రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

రైతుభరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు ఏడాదికి ఎకరాకి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఏడాది గడిచిన తరువాత శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో రైతులకు రూ.12000 మాత్రమే రైతుభరోసా ఇస్తామని చెప్పడం సరైనది నిర్ణయం కాదని తెలిపారు. రైతులను నమ్మించి ఓట్లు వేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం పూర్తి చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.

1

నవతెలంగాణ

నల్లగొండ

సోమవారం జనవరి 06, 2024 www.navatelangana.com

యువత క్రీడల్లో ముందుండాలి

- మాజీ వైస్ఎంపీపీ కల్లూరి యాదగిరి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



యువత క్రీడల్లో ముందుండాలని మాజీ వైస్ఎంపీపీ కల్లూరి యాదగిరి అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడల్లో ఎల్లారెడ్డి గూడెం గ్రామం ఇందిరమ్మ కాలనీ చెందిన రెబల్ టీంకు ఆయన టీషర్ట్స్ అందజేశారు. అనంతరం క్రీడలు మానసి కోల్లాసానికి దోహదపడ్తాయన్నారు. టోర్నమెంట్ గెలిచి ఊరికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండు రవి, బొల్లెద్దు సైదులు, దండుశ్రీను, దండు శంకరయ్య, మాదగోని సైదులు, బొడ్డుపల్లి శంకరయ్య, యూత్ సభ్యులు ఇంద్రకంటి శ్రీను, దండు జయరాం, ఇంద్రకంటి సురేష్, చింటూ గణేష్, మహేందర్ పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలి

- లాటరీ ద్వారా ఎంపికైన వారికి వెంటనే స్వాధీనపర్చాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి





నల్గొండ పట్టణంలో నిర్మించిన 5502 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాల కల్పించి జనవరి 26 నాటికి లబ్దిదారులకు స్వాధీనపరచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం జిల్లావ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సందర్శన కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలో సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం సందర్శించింది.ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం 2859 నిర్మించి 1010 మాత్రమే పంపిణీ చేసిందన్నారు.అనేక చోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు జరిగి శిథిలావస్థకు చేరుతున్న పరిస్థితి ఉందన్నారు.కొన్నిచోట్ల నిర్మాణాలు పూర్తయి లబ్దిదారులను ఎంపిక చేసి స్వాధీన పరచకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు పెట్టి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ప్రజలకు పంచకుండా దుర్వినియోగానికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్నా అసంపూర్తిగా మౌలిక సదుపాయాలు లేకుండా నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించి పూర్తిచేసి ప్రజలకు పంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన 552 మంది లబ్దిదారులకు జనవరి 26 నాటికి స్వాధీన పరచాల ని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం మాట్లాడుతూ లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులకు మాత్రమే స్వాధీనపరచాలని డిమాండ్ చేస్తూ జనవరి 6 నుండి 10 వరకు పెద్ద గడియారం సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని తెలిపారు. 15 నుండి 25 వరకు వార్డుల వారిగా లబ్దిదారులతో సమావేశాలు నిర్వహిస్తామని జనవరి 26న ప్రభుత్వం పంపిణీ చేయని యెడల ఫిబ్రవరి ఒకటి తర్వాత ఏ రోజు నుండైనా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో లబ్దిదారులతో కలిసి ఆక్రమించి స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకుంటారని ప్రకటించారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే స్పందించి మౌలిక సదుపాయాలు పూర్తి చేసి లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులకు స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నర్సింహ, దండెంపల్లి సరోజ, గాదెనరసింహ, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, భూతం అరుణ, మారగోని నగేష్, సీత వెంకటయ్య,లబ్దిదారులు ఎస్‌కె.లతీఫ్, పిచ్చమ్మ సుల్తాన్, నిర్మల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌సీ భవనాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి

- ఆంటినేటల్ పరీక్షల తాత్కాలిక భవన నిర్మాణానికి శంకుస్థాపన
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



గర్భిని స్త్రీల గర్భస్థ శిశు పరీక్షలకు సంబంధించి నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక ఏఎన్ సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆంటినేటల్ పరీక్షల తాత్కాలిక భవన పనుల ని ర్మాణానికి పూజ చేశారు. గర్భస్థ పరీక్షల నిమిత్తం ప్రతిరోజు ఆస్పత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు, అంతేగాక ప్రసవానికి ముందు ఆస్పత్రిలో చేరే వారు, వారి సహా యకులకు అనువుగా ఉండేందుకుగాను తాత్కాలికంగా ఈ కేంద్రం నిర్మాణాన్ని చేపట్టామన్నారు. ఈ నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలని, అంతేకాక సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం మంత్రి ఆస్పత్రిలోని పలు వార్డులను, విభాగాలను పరిశీ లించారు. పోస్ట్ నేటల్ వార్డు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పోస్ట్ నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లి ,బిడ్డల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు ,ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈ వార్డు ఉపయోగ పడుతుందని చెప్పారు. ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. ఆస్పత్రిలో పనిచేసే పలువురు డాక్టర్లు,స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఇతర ప్రాంతాలలో డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారని తెలుసుకున్న మంత్రి ఆస్పత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను తీరుస్తామని ఆస్పత్రికి యాజమాన్యానికి తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంచి సేవలను అందించిన బెస్ట్ డాక్టర్‌కు ప్రతినెలా రూ.15వేల పారితోషికం ఇచ్చే విధంగా ఇది వరకే ప్రకటించడం జరిగిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ పొట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ వందన,డాక్టర్ స్వరూపారాణి, పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారుల భద్రత ప్రభుత్వాల బాధ్యత

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



మహిళలు, చిన్నారుల భద్రత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని వీరనారి ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణమ్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు.ఈరోజు నల్లగొండలోని బాల భవనంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కుల సాధనకై పోరాడతామన్నారు. మహిళలకు, బాలలకు ఆహారం అందకపోవడం వలన దేశంలో రక్తహీనతకు గురవుతున్నారని తెలిపారు. పౌష్టికాహారం అంది ంచేందుకు ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. దేశంలో నానాటికి చిన్నారులపై, మహి ళలపై, దాడులు, దౌర్జన్యాలు ,అత్యాచారాలు జరు గుతున్నాయని విమర్శించారు.దేశంలో ఆడపిల్లల నిష్పత్తి రోజురోజుకు తగ్గిపోతుందని తెలిపారు.తద్వారా దుష్ప్రభావం సమాజంపై పడుతుందని తెలిపారు. చదువుకున్న మహిళలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.నేడు మద్యం, మత్తు పదార్థాల వలన యువత పెడదారి పడుతుందని తెలిపారు. మద్యం వల్లనే అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయని తెలిపారు .సోషల్ మీడియా ప్రభావం విచ్చలవిడిగా వస్తున్న దృశ్యాలు. సీరియల్స్. అశ్లీల సినిమాలతో అనేక ప్రభావాలు మహిళలపై పడి వారికి రక్షణ కరువైందని తెలిపారు. వీటిని ప్రభుత్వాలే నియంత్రించాలని కోరారు. ముఖ్యంగా నేడు మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దాడులపై సమగ్రంగా చర్చలు జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. తల్లితండ్రులు పిల్లల భవిష్యత్తు పైన, క్రమశిక్షణ పైన మంచిమార్గం నడవడిక పైన బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నేటిబాలలే రేపటి పౌరులని, వారి బంగారు భవిష్యత్తుకు ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు .ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు మంజుల పాల్గొన్నారు.

దినసరి కూలీల రేట్ల పెంపు

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల భవన నిర్మాణ దినసరి కూలీల రేట్లు పెంచడానికి మేస్త్రీల సంఘం అంగీకరించినట్లు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం మేస్త్రీలకు, దినసరి కూలీల మధ్య నూతన రేట్ల ఒప్పందం జరిగిందన్నారు. దినసరికూలికి అదనంగా రోజుకు రూ.50 పెంచివ్వడానికి మేస్త్రీల సంఘం ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ఒక ఏడాది పాటు ఉంటుందని తెలిపారు. దినసరి కూలీల రేట్లు పెంచిన మేస్త్రీల సంఘానికి ఆయన, కూలీల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పాల నర్సింహ , మేస్త్రీల సంఘం నాయకులు గండమల్ల రాములు, రుద్రవరం మహేష్,నాగిళ్ళ రాజు,సీహెచ్.విజయ్, మేళ్ళపాటి వెంకటరెడ్డి, పాల పెద్ద నర్సింహ, మంచాల గణేష్, కూలీల సంఘం అధ్యక్షురాలు సింగపాక అండాలు, కార్యదర్శి బొబ్బిలి కవిత, అరుణ, ఎల్లమ్మ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక నర్రారాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం సాకుంట్లనర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానంలో భాగంగా నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. ఒకే ఒకే ఇంటిలో రెండు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని, ఆ కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నిరుపేదలకు ఇండ్లు నిర్మించుకునేందుకు స్థలాలు లేవని, అట్టి వారిని గుర్తించి ప్రభుత్వమే వారికి ఇంటి స్థలాలు చూపించి ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండలకార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, మండల కమిటీ సభ్యులు ఆకులభాస్కర్, కొప్పుల అంజయ్య, చెన్నబోయిన నాగమణి, బహురోజు ఇందిరా, వంటెపాక కృష్ణ, ఎరుకల అంజయ్య, గింజల లక్ష్మి, బొడ్డుపల్లి లక్ష్మనర్సయ్య, వెంకటరంగారెడ్డి, బండమీది ఎల్లయ్య పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లను వెంటనే పూర్తి చేసి పేదలకు పంచాలి

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి పేదలకు పంచాలని సీపీఐ(ఎం) చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గుండ్రాంపల్లి గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్రాంపల్లి గ్రామంలో గత ప్రభుత్వం 2018లో రూ.286.24 లక్షల విలువతో 56 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, నిధులు మంజూరైనప్పటికీ నేటికీ పేదలకు ఇండ్లను పంచ కపోవడం శోచనీయమన్నారు.కొత్త ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్నా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై దృష్టి పెట్టడం లేదని, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రికి సీపీఐఎం ఆధ్వర్యంలో కలిసి మాట్లాడి వెంటనే పేదలకు ఇండ్లు పంచాలని వినతిప త్రాలు అందజేశామన్నారు. జిల్లా మంత్రి , స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేసి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, సీనియర్ నాయకులు ఎండి.జహంగీర్, జోగు లక్ష్మయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, కూరాకుల అంజయ్య, రత్నం యాదయ్య, బుస్సు అశోక్, ఎండి మైదిన్, గరిశే వెంకటేష్, సర్గాల అశోక్, అంబాల శేఖర్, బుస్సు జంగయ్య పాల్గొన్నారు.

గుమ్మడవెల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామానికి చెందిన ఆలంపల్లి పాపయ్య బుచ్చమ్మల జ్ఞాపకార్థం గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ కుమారుడు ఆలంపల్లి మురళి చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడు తాయని వ్యక్తుల మధ్య స్నేహం బావా సంబంధాలు పెంపొందుతాయని అన్నారు. క్రికెట్ పోటీల్లో పాల్గొని తమ గ్రామానికి మొదటి బహుమతి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, బచ్చనబోయిన శ్రీనివాసులు, పంగలాలయ్య, గిరి వెంకటయ్య, పంగా మల్లేష్, బొడ్డుపల్లి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, వెంకటరెడ్డి, బూరుగు యాదయ్య, ఎస్కే లతీఫ్, ఎస్కే ఫయాజ్, కొండమీది శంకర్, బొడ్డుపల్లి రామకృష్ణ, అబ్బన బోయిన విష్ణు, కృష్ణ, తదితర గ్రామ యువకులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌లో బొట్టుగూడ స్కూల్‌కు ప్రథమ స్థానం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్లగొండలోని డాన్ బోస్కో స్కూల్‌లో నిర్వహించిన జిల్లా సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ మానెక్ అవార్డు 2023-24 ప్రదర్శనలో ప్రభుత్వ హైస్కూల్ బొట్టుగూడ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు డా.వై శ్యామ్ సుందర్ రెడ్డి గైడెన్స్‌లో విద్యార్థి ఎస్.మహేష్ ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపికయ్యారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్‌ని ఆదివారం ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతితో కలిసి మండల మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వాదం తీసుకున్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మానక్ ఎగ్జిబిషన్‌కు కుర్మపల్లి విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-చింతపల్లి



నల్లగొండలోని డాన్‌బోస్కో ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జెడ్పీహెచ్ఎస్ కుర్మపల్లీలో పదో తరగతి చదువుతున్న శివ, తులసి ప్రదర్శించిన సేఫ్టీ ఎలక్ట్రిక్ స్ట్రీట్ పోల్ అనే ప్రాజెక్టు స్టేట్ లెవెల్‌కి ఎంపికై శాసనమండలి చైర్మెన్ గుత్త సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని మరియు మెమొంటోను అందుకుంది. ఈ ప్రాజెక్టు గైడ్ టీచర్ సిలివేరు నారాయణ మాట్లాడుతూ వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా కరెంటు స్తంభాలగుండా కరెంటు ప్రసరించడం ద్వారా అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని, దానిని నివారించడానికి ఏర్పాటు చేసిందే ఈ ప్రాజెక్టు అని అన్నారు. దీనిలో ముఖ్యంగా కరెంటు స్తంభంలో కరెంటు ప్రవహిస్తున్నప్పుడు అలర్ట్ చేయడానికి హెచ్చరికగా రెడ్ లైట్‌ను అమరచడం జరిగింది. మరియు దానిని కూడా గమనించకుండా కరెంటు పోల్ దగ్గరికి వెళ్తే బీప్ సౌండ్ వస్తుంది. కావున ఎవరు కూడా కరెంటు ప్రసరిస్తున్న స్తంభాన్ని ముట్టుకోకుండా తద్వారా ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు స్టేట్ లెవెల్‌కి ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాల సిబ్బంది గ్రామస్తులు ఆ విద్యార్థిని ఎంతగానో అభినందించారు.

పక్షుల గానం ప్రకృతికి మేలిమి రాగం !

నవతెలంగాణ-పెద్దవూర

పక్షుల గానం ప్రకృతికి మేలిమి రాగం అని, పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయని వాటిని కాపాడటం మన కర్తవ్యం' అని భారతదేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ అన్న మాటలు గుర్తుకు తెచ్చు కోవాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి జాతీయ పక్షులదినోత్సవం సందర్భంగా పక్షులను ప్రేమతో చూడాలని అన్నారు. పక్షులను రక్షించడం కేవలం ప్రకృతికి మేలు చేయడం మాత్రమే కాదు, మన భవిష్యత్తు తరాలకు ప్రకృతి సంపదను అందించడం. ప్రతి వ్యక్తి పక్షుల రక్షణలో తమ పాత్ర గుర్తించి, వాటి జీవనాన్ని కాపాడే చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఐక్యతతో యాదవులు అభివృద్ధి సాధించాలి

- షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ స్టేట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఐక్యతతో యాదవులు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తెలంగాణ స్టేట్ షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పిలుపునిచ్చారు. అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 క్యాలెండరును యాదవ రాష్ట్ర విద్యావంతుల వేదిక కోఆర్డినేటర్ డాక్టర్ రమాదేవి వెంకట్ యాదవ్‌తో కలిసి ఆదివారం ఆయన ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఎవరికీ నష్టం చేయని జాతి యాదవులదని, జాతి సమగ్రతకు విద్య, రాజకీయ ఆర్థిక చైతన్యం ఎంతో ముఖ్యమన్నారు. ఆ దిశగా తన వంతు సహకారం అందిస్తానన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం భవన నిర్మాణానికి రూ.10లక్షలు సాయం చేసేందుకు నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డిని కోరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ యాదవ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, జంగా లక్ష్మణ్‌యాదవ్, దారం మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ చిమట మదార్, మాజీ జడ్పీటీసీ మట్టపల్లి సైదులు యాదవ్, కౌన్సిలర్లు మలగ రమేష్, చల్ల నాగమ్మ వెంకన్న యాదవ్ డీబీఆర్ యాదవ్, కృష్ణ, బిక్షం, పెద్దిబోయిన వెంకటరమణ. చిర్ర మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

27వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-క్లాక్‌టవర్



సమగ్రశిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు ఆదివారంతో 27వ రోజుకుచేరుకుంది. సమ్మెలో భాగంగా బజ్జీలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు మొలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ పథకమని దాటవేత ధోరణితో మాట్లాడుతున్నారని, ఎన్నికల ముందు మా వ్యవస్థపైన పూర్తి అవగాహన ఉందని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పరిష్కరిస్తానని చెప్పి మరిచారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి మేడి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.సావిత్రి, కోశాధికారి పాలడుగు పుష్పలత, సాయిలు, ఉపాధ్యక్షులు వెంకట్, జి.వెంకటేశ్వర్లు, ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు, బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి.వెంకటేశ్వర్లు, దార వెంకన్న, దారం శ్రీనివాస్, ఇటికాల రమేశ్, వసంత, సుజాత, మంగనిరంజన్, చెరక వెంకటకృష్ణ,వేముల నాగయ్య, సుంకోజు భిక్షం, రాగిపణి, భిక్షమాచారి, మొయిజ్‌ఖాన్, అజీమ్ బాబా పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

స్థానిక ఫెయిత్ బంజారా ఆశ్రమ చిన్నారులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్ కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లను చిన్నారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రమాబాయి, చిన్నారులు పాల్గొన్నారు.

సాయిరాంకు రాష్ట్రస్థాయి సేవా పురస్కారం



నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం తెలంగాణ ప్రజా సంఘాల ఉద్యమాలలో చురుకుగా పాల్గొని సేవలు అందించినందుకు గాను పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కారం లభించింది. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఆయన ఈ పురస్కారం తెలంగాణ శాసనమండలి సభ్యులు, ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి చేతులమీదుగా అందుకున్నారు.

క్రికెట్ జిల్లా చాంపియన్స్‌గా మిస్టర్ డిపెండబుల్స్ జట్టు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ క్లియో గ్రౌండ్ నందు పది రోజులుగా జరుగుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ చాంపియన్స్ టోర్నమెంట్‌లో స్థానిక జట్టు మిస్టర్ డిపెండబుల్స్ అద్భుతంగా రాణించి ఘన విజయాలను నమోదు చేసుకుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా చాంపియన్స్‌గా నిలిచారని క్రికెట్ కోచ్ కావలి వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్లు రోహిత్, సమిలు సీనియర్ క్రీడాకారులు జానీ పాషా,భరత్ రెడ్డి, సాయి క్రిష్ణ, ఆర్ ఈ.వెంకన్న, పగిళ్ళ వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.జిల్లా వ్యాప్తంగా 20 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్ లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా మహేశ్, బెస్ట్ బ్యాట్స్ మెన్ గా హరి, బెస్ట్ బౌలర్ గా మణి కిరణ్ లు ఎంపికయ్యారని నిర్వాహకులు మాజిద్, ముజాహిద్ లు తెలిపారు.

కాంగ్రెస్ నాయకులకు ఘనస్వాగతం

నవతెలంగాణ-చింతపల్లి

నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ హోటల్‌లో ఆదివారం గిరిజన ఆదివాసి కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా వెళుతున్న తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ, మరియు తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు చింతపల్లి మండలంలోని కురుమేడి ఎక్స్ రోడ్లో భాగ్యమ్మ ఫంక్షన్ సమీపంలో ఆదివారం వారికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాలతో సన్మానించారు. సన్మానించిన వారిలో మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచులు కురుమేటి బజారు, మార్కెట్ డైరెక్టర్ గౌని జంగయ్య, కేతావత్ శ్రీను, బుర్రి యాదయ్య గౌడ్, ముద్దం శేఖర్ గౌడ్, తేరేటిపల్లి శేఖర్, పోలేమోని శేఖర్, చిక్కుడు సాయిరాం, అనంతుల రామకృష్ణ, గోరేటి సాలయ్య, మాడుగుల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి జల్లా రమేష్, జల్లా రమేష్, రాజు అంజన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

వాసవీ క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ రీజియన్ సమావేశం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పట్టణంలోని స్థానిక కన్యకప రమేశ్వరి ఆలయంలో వాసవీక్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ రీజియన్-2025 సమా వేశాన్ని చైర్మెన్ వెచ్చా సతీష్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా చైర్మెన్ కుమారుడి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం చైర్మెన్ సతీష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిరాయాల షత్రయ్య, లకుమరపు పాండురంగయ్య, రేపాల మంచుకొండా, శ్రీనివాస్, కర్నాటి శ్రీను, జనార్ధన్, ఉట్కూరు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పెరిక హాస్టల్ అధ్యక్షుడిగా డాక్టర్ రాజేశ్



నవతెలంగాణ-కోదాడటౌన్

పెరిక కులస్తులంతా ఐక్యంగా ఉండి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పలువురు పెరిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్ కు నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన అధ్యక్షులు హసనాబాద రాజేష్ గౌరవ అధ్యక్షులు పాయిలి కోటేశ్వరరావు లకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిక కులస్తులంత ఐక్యంగా ఉండి అంతా ఒక తాటిపై నిలబడి ఎలక్షన్లు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పెరిక హాస్టల్ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక సంఘం నాయకులు కృష్ణా, ప్రభాకర్, రామినేని శ్రీను, బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాక జనార్ధన్, రామినేని సత్యనారాయణ, వనం నాగేశ్వరరావు, కేయస్ రావు, బచ్చు శ్రీను, బత్తిని కృష్ణ,బుడిగం కిరణ్, జయరామయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-సూర్యాపేట

బాధిత కుటుంబాలకు ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా పలు రకాల ప్రమాదాలు, అనారోగ్యంతో వైద్య ఖర్చుల నిమిత్తం వచ్చిన 118 చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జీడీ భిక్షం, సవారాల సత్యనారాయణ, నెమ్మది భిక్షం, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్



నవ తెలంగాణ-సూర్యాపేట

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగురి గోవింద్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీతారాంపురంలో జరిగిన పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే వేగవంతం చేసి ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. నియోజకవర్గానికి 3500 ఇస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారని అవి ఏ మూలకు సరిపోవని పేర్కొన్నారు. నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల కు నేటికీ బిల్లులు రాలేదని ప్రభుత్వం వెంటనే వాటికి కూడా బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని ప్రజలు ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వం తక్షణమే భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలం లేని పేదలకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. రేషన్ కార్డులు లేక గత పది సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ప్రకటనకు మాత్రమే పరిమితమైంది తప్ప సంవత్సర కాలంగా ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదన్నారు. తక్షణమే అర్హులందరికీ రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ వన్ టౌన్ పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, మామిడి పుల్లయ్య, పిట్టల రాణి, ఒట్టే ఎర్రయ్య, కప్పల సత్యం, మాధగోని మల్లేష్, టేకుల సుధాకర్, రాచూరి జానకిరాములు, పోతురాజు లక్ష్మి, మారయ్య గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలి

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి వినతి



నవతెలంగాణ-మోతె

ఈ ప్రాంత ప్రజానీకానికి తీవ్ర నష్టం కలిగించేఇథనాల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని కోరుతూఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మోతే మండలానికి వచ్చిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ మోతే మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ అనుమతులు వెంటనే రద్దు చేయాలని కోరారు. కంపెనీపనులు పూర్తి అయితే చుట్టుపక్కన గ్రామాలైన ఆత్మకూర్ (ఎస్) మండలంశెట్టి గూడెం, కోట పహాడ్, మోతే మండలం సర్వారం, కూడలి, అప్పన్నగూడెం, బురకచర్ల, గోల్ తండా, మేకల పాటి తండా, సిరికొండ గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, వీటితో పాటు చుట్టుపక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పైఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.ఈ ఇథనాల్ కంపెనీ కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నెలకొని ఉందన్నారు. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ 20 కిలోమీటర్ల మేర మనుషులు బతికే పరిస్థితి ఉండదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతుల పంటలు పూర్తిగా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బంగారం పండే పంట భూములు బీడు భూములుగా మారే పెను ప్రమాదం ఉందన్నారు.ఈ ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్ లోకి వదిలితే చుట్టుపక్కన ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి నీరు కలుషితంగా మారి ప్రజలు, రైతులు, పశువులు, చేపలు, మూగజీవులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయమై తక్షణమే స్థానిక ఎమ్మెల్యే అయిన ఉత్తం పద్మావతి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు జోక్యం చేసుకొని అనుమతులు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా నాయకులు మందారి డేవిడ్ కుమార్, మట్టిపల్లి సైదులు, నల్లెడ మాధవరెడ్డి, గంట నాగయ్య కొనుకుంట్ల సైదులు, అలుగు బెల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

స్విమ్మింగ్ పూల్స్‌తో వ్యాయామం, మానసికోల్లాసం

- రాయల్ స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



నవతెలంగాణ-కోదాడటౌన్

స్విమ్మింగ్ చేయడం వలన శరీరానికి వ్యాయామం, మానసికోల్లాసం లభిస్తాయని, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్ లో రంగన్న గుడి వెనుక కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు యజానుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాయల్ స్విమ్మింగ్ పూల్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. నగరాలకు ధీటుగా కోదాడ పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని, కోదాడలో అత్యాధునిక సదుపాయాలతో స్విమ్మింగ్ పూల్‌ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్విమ్మింగ్‌తో శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసం కలుగుతాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఊబకాయం తగ్గేందుకు స్విమ్మింగ్ దివ్య ఔషధం అన్నారు. వీటితోపాటు ఆత్మరక్షణకు ఈత ఎంతో దోహదపడుతుందన్నారు. నిర్వాహకులు నాణ్యమైన సేవలు అందించి స్విమ్మింగ్ పూల్ ను అభివృద్ధి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టి పి సి సి డెల్గేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మున్సిపల్ వైస్ చైర్మన్ కందులకోటేశ్వరరావు, బాగ్దాద్ ఈదుల కృష్ణయ్య చింతలపాటి శ్రీనివాసరావు, మహమ్మద్ అబ్దుల్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా రంగా



నవతెలంగాణ-మునగాల

బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా మండలానికి చెందిన పొనుగోటి రంగా ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నియామక పత్రాన్ని రంగాకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందాల్సిన సంక్షేమ ఫలాలు కోసం సంఘం అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో బీసీల అధికారమే లక్ష్యంగా మునుముందు మరిన్ని పోరాటాలు నిర్వహింస్తామ న్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రకారంగా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పొనుగోటి రంగాను అభినందించారు. అధ్యక్షుడు రంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతలు చెప్పారు. జిల్లాలో బీసీల అందరిని ఐక్యం చేసుకొని బీసీల సంక్షేమానికి ఉద్యమిస్తానన్నారు.ఈ కార్యక్ర మంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లుట్ల శ్రీనివాస్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగ య్య యాదవ్, బిసి యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అ ధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్,బీసీ నాయకులు రాజేష్, వీరయ్య పాల్గొన్నారు.



గౌడ ఉద్యోగుల నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నియోజకవర్గం గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికల నిర్వహకులు హాజరయ్యారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బెల్లంకొండ రామచందర్, అధ్యక్షులుగా తుమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రమేష్ గౌడ్, కోశాధికారిగా పెండెం రాంబాబు, ఉపాధ్యక్షుడిగా దాసు అంజయ్య, గౌడ్ పెండెం సైదులు, కారింగుల కృష్ణమూర్తి, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా దొంతగాని పుల్లయ్య, సహాయ కార్యదర్శిగా రౌతు సత్యనారాయణ, కాసాని హైమావతి, కార్యదర్శిగా పెండం మురళి, మహిళా కార్యదర్శిగా పెండెం నాగమణి, మరియు జిల్లా కౌన్సిలర్ల ఎంపిక జరిగింది.

25నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు

- జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం పిలుపు



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఈ నెల 25 నుండి 28వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ వారు కోరారు. ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజల పక్షాన నికరంగా నిలబడి సమరశీల పోరాటాలు చేస్తున్న కష్టజీవుల గొంతుకగా నిలదీస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయుటకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజా సమస్యలు మాత్రం తీరలేదు. కొలువులు లేక నిరుద్యోగ యువత, ఎదురుచూపులు చూస్తోంది కూలీలు అసంఘటితరంగా కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. ఆదివారం హుజూర్‌నగర్ మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ తల దాచుకోవడానికి జానెడు జాగా లేక అల్లాడిపోతున్న ప్రజల పక్షాన ఇండ్ల స్థలాల కోసం సీపీఎం పోరాడుతుందని తెలిపారు. కేంద్రంలోని మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాల వలన నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తూ కార్పొరేట్లకు దేశ సంపదను దోచుపెడుతుంది. ఆదాని, అంబానిల సర్కార్‌గా మారింది. పెట్రోల్, డీజిల్ నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలు బతకలేని దుర్భర పరిస్థితులు కల్పిస్తుందని విమర్శించారు. నిత్యావసర సరుకులు ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నది. అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుంది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలను రైతు భరోసా, రుణమాఫీ, గృహలక్ష్మీ, తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను కావున ఈ మహాసభలు జయప్రదం చేయండం కోసం ఆర్థికంగా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగెళ్ళ వెంకట్ చంద్ర, కొప్పుల నాగమ్మ, చందాల బిక్షం, షేక్ ఖాసీం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, షేక్ సైదా, మాదూరి నరసింహాచారి, పార్టీ సీనియర్ నాయకులు చేకూరి తిరుపయ్య, తంగేళ్ల గోపరాజు పాల్గొన్నారు.

షరతుల్లేకుండా రైతుభరోసా అందించాలి



నవతెలంగాణ-మునగాల

ఏలాంటి షరతులు లేకుండా రైతులకు వెంటనే రైతు భరోసాను అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ సమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఇండ్లు భూమిలేని పేదలకు 12వేలు వెంటనే అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఇండ్లులేని పేదలకు రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు నేటికి బిల్లులు రాలేదని ప్రభుత్వం వాటికి కూడా బిల్లులు మంజూరు చేయాలని కోరారు. అర్హులైన వారరందరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, జూలకంటి విజయ లక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు స్టాలిన్‌రెడ్డి, వెంకన్న, ఉపేందర్, మల్లారెడ్డి, వెంకట కోటమ్మ నాగయ్య, కృష్ణారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి

నవతెలంగాణ-మోతె

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతిని మండల కేంద్రంలోని ప్రయివేటు పాఠశాలల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలు వేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీసీఫ్ జిల్లా అధ్యక్షులు జై నరసింహారావు మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం ప్రవేటు ఉపాధ్యాయులకు కార్పొరేషన్ హెల్త్ కార్డులు ఐడి కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రైవేట్ పాఠశాలలు పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. సావిత్రిబాయి పూలే అనేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసి మహిళా విద్యాభివృద్ధికి ఆమె పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ నరసయ్య, హైదరాబాద్ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు, శాంతినికేతన్ ప్రిన్సిపాల్ రాములు, కస్పాండెంట్ ఎల్లయ్య ,ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసమే కరాటే

- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరం అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. ఆదివారం స్థానిక బేబీ మూన్ స్కూల్లో సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డు అకాడమిక్ ఇండియా ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ అందజేసినంతరం వారు మాట్లాడారు. ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారులు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కరాటే లో శిక్షణ పొందడం వల్ల ఆత్మరక్షణ తో పాటు శరీరక ధృఢత్వం చేకూరుతుందన్నారు. కరాటే మాస్టర్ సుమన్ బాలురల తోపాటు బాలికల సైతం కరాటే శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. కరాటే విద్యార్థులకు, కరాటే ఆర్గనైజేషన్ వారికి కావలసిన సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తామన్నారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన వారికి ఎల్లో బెల్ట్ 20, ఆరెంజ్ బెల్ట్ 20, గ్రీన్ బెల్ట్ 8, బ్లూ బెల్ట్ 2, పర్పుల్ బెల్ట్ 1 సర్టిఫికెట్ లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు కౌన్సిలర్ ఎలిమినేట్ అభినయ్, కుంభం రాజేందర్, అన్నెపర్తి రాజేష్, చివ్వేంల మండల అధ్యక్షులు వీరన్న నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, కర్నాకర్ రెడ్డి, పందిరి మల్లేష్, చెంచల నిఖిల్ నాయుడు, కరిముల్లా బేగ్, మద్దెబోయిన శ్రీనివాస్,కోల నాగరాజ్, సీనియర్ కరాటే మాస్టర్లు జేవి రమణ, సూర్య, ఆర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ మహిళ సావిత్రిబాయి పూలే

- ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే దేశం గర్వించదగ్గ మహిళ అని మాజీమంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాళ్లకు అవార్డ్సను ప్రదానం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మహిళల చైతన్యంతోనే సమాజంలో పూర్తిస్థాయి అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. మహిళలు అన్నిరంగాలలో రానించాలన్న సావిత్రిబాయి ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు.మహిళలను విద్యావంతులను చేయాలన్న మహాత్మా జ్యోతిరావ్ పూలే గొప్ప ఆలోచనతో ముందుగా తన సతీమణి నే చదివించి ఉపాధ్యాయురాలిని చేశారని పేర్కొన్నారు. అయన మార్గంలోనే సావిత్రి బాయి ఎంతోమంది మహిళలను చైతన్య వంతుల్ని చేశారని తెలిపారు. ఇంటిని చక్కదిద్దినట్టే సమాజాన్ని చక్కదిద్దడంలో మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. అటువంటి మహిళా ఉపాధ్యాయురాళ్లను సత్కరించుకోవడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఇంతటి కార్యక్రమాన్ని చేపట్టిన బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.వచ్చే ఏడాది ఇటువంటి కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించుకుందామని పేర్కొన్నారు.

రైస్ మిల్లు డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రైస్ మిల్ డ్రైవర్ చింత శ్రీను కుటుంబానికి రైస్ మిల్ డ్రైవర్లు అంతా కలిపి రూ.60వేలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్కెవి అధ్యక్షుడు చలువాది సైదులు, ఐఎన్టీయూసీ అధ్యక్షుడు చలిగంటి జానయ్య, సీఐటీయూ అధ్యక్షులు చింత కాయల పర్వతాలు, సిహెచ్ ఎర్రయ్య, వీరబాబు, ఎస్ బాలకృష్ణ, పీ లింగయ్య, బ్రహ్మం, వెంకన్న, పి మల్లయ్య బి వెంకట్ రెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో విజయం సాధించాలి



నవతెలంగాణ-కోదాడటౌన్

నేటి విద్యావ్యవస్థలో ఉద్యోగాలకు సంబంధించిన వాటిలో విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మెన్ బాణాల వసంత వెంకట్ రెడ్డి మరియు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు అన్నారు. నేడు కోదాడ పట్టణంలోని రేస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ జూనియర్ కళాశాలలో కోదాడ నియోజకవర్గ స్థాయిలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన వారు ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు ఉన్నటువంటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా వారి చదువులను కొనసాగించి ఉన్నత స్థాయిలో ఎదిగి వారి తల్లిదండ్రులకు చదువు నేర్పినటువంటి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ టాలెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఇట్టి పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి 490 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు తెలిపారు ఈ పోటీల్లో విజేతలైన వారికి ఈనెల 8వ తారీకు బుధవారం రోజున బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమన్నా నరేష్ చందు కుమార్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు సిరికొండ శ్రీనివాస్ మహేష్ రమేష్ మండవ మధు జ్యోతి శైలజ షేఫియా పుష్పలత శ్రావణి అనన్య చందన వాసంతి ఉద్విత తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఈ నెల6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సైదయ్య గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6వ తేది నుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని చెప్పారు. ఈ దరఖాస్తులు ఆన్లైన్ ద్వార మాత్రమే చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ద్వార 6వ తరగతిలో 100 సీట్లు, 7నుండి10 తరగ తులలో ఖాళీ సీట్లు భర్తీ కానున్నాయని చెప్పారు. ప్రవేశ పరీక్ష 6వ తరగతికి ఏప్రిల్ 13న ఉదయం10 గంటల నుండి 12 గంటలవరకు, 7 నుండి 10వ తరగతి వారికి 2 గంటల నుండి 4 గంటలవరకు స్థానిక మోడల్ స్కూల్లో నిర్వహిస్తామని తెలిపారు.

'టీడీపీ పూర్వ వైభవానికి కృషి చేయాలి'

నవతెలంగాణ-మద్దిరాల



తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి టీడీపీ అభిమాని కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు దండేపల్లి నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి పథంలో నడిపిన ఘనత తెలుగుదేశం పార్టీకి, జాయతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని అన్నారు. పలు పార్టీల స్వార్థ పూరిత ప్రయోజనాలకోసం కన్న తల్లి లాంటి పార్టీని మోసం చేసి పార్టీని బలహీన పరిచారని అన్నారు తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని అభిమానులు రెట్టించిన ఉత్సాహంతో ఉన్నారని, మళ్లీ తెలంగాణలో పార్టీని పునర్నిర్మానించి అధికారంలోకి తీసుకురావడానికి తెలుగు యువత పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తెం వీరన్న, సిలువేరు బాలకృష్ణ,నల్లగంటి నరేష్,జలగం నరేష్,ఛామకూరి శ్రీను ,వెనమల్ల ప్రవీణ్,చామకురి సుధీర్, నరేష్,నవీన్,రాము వేణు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఆదివారం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీద సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు షేక్ గోరీబి చోటేమియ, బోదాసు రాజేష్‌లకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్, మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్, షేక్ చోటామియా, బోదాసు గండయ్య తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామరం మండలంలోని మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1881-82 లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరేసుకున్నారు. 43 ఏండ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవనస్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎలేజర్,బెస్ట్ శోభ, ఆంజనేయ శాస్త్రి, నిర్మల జ్యోతి,విద్యార్థులు ముత్యాల హనుమంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మురళీకృష్ణ,ఉపేందర్‌చారి, తోట వెంకటేష్, ప్రకాష్‌రెడ్డి, సహదేవ్,రాజిరెడ్డి,సత్తిరెడ్డి, అరుణ,అరుంధతి నర్మద ,వినోద పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను పరిష్కరించాలని జై కేసారంలో రిలే నిరాహార దీక్షలు

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని జై కేసారం గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలకు నిధులు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.గ్రామ పంచాయతీలో నిధులు లేక గ్రామాలభివృద్ధి కుంటుపడిందన్నారు.సీపీఐ(ఎం) బృందం గ్రామాల సర్వేలో అనేక సమస్యలు వెలికి తీశామని తెలిపారు. ఈ సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో రెండు రోజుల దీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,అధికారులు స్పందించి జైకేసారం గ్రామ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.గ్రామీణ స్థాయిలో కూడా ప్రభుత్వ విద్య, వైద్యానికి ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా గంగాదేవి సైదులు,రాగీరు కిష్టయ్య,డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్ మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్,చీరక అలివేలు, పార్టీ గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్ ,నాయకులు బోదాస్ వెంకటేష్,పల్లెశివకుమార్, మాధగోని మారయ్య,ఎడ్ల నర్సింహ,కొండే శ్రీశైలం,ఆదిములం నందీశ్వర్,రాగీరు యాదయ్య,పాలమకుల రాకేష్,రుద్రగోని మధు,అన్నం రాముడు తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రులను పరిశీలించిన ఎన్‌సీడీ రాష్ట్ర బృందం

నవతెలంగాణ-భువనగిరి



ఈనెల 8 9వ తేదీలలో నిర్వహించే జాతీయ స్థాయి ఎన్‌సీడీ సదస్సులో భాగంగా ఆ అసంక్రమిత వ్యాధి రాష్ట్ర బృందం యాదాద్రి భువనగిరి జిల్లాలోని జిల్లా ఆస్పత్రిని,బస్తీదవాఖాన, బొల్లేపల్లి పీహెచ్‌సీ, కొండమడుగు పీహెచ్‌సీ, అనంతరం అయుష్, ఆరోగ్యమందిరం, పోచంపల్లి పీహెచ్‌సీ, ముక్తాపూర్ ఆయుష్ ఆరోగ్య మందిరాలలో జేవీ శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు.సమన్వయకర్తలకు వైద్య సిబ్బందికి శిక్షణ, సూచనలు ,సలహాలను,సందేహాలను నివృత్తి చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ శిల్పిని, పీఓఎన్‌సీడీ డాక్టర్ వీణ, వైద్యాధికారులు నెహ్రూ పాల్గొన్నారు.

పీఎం కిసాన్ యోజన పథకాన్ని ప్రతి రైతుకు వర్తింపజేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన పథకాన్ని అర్హులైన ప్రతీ రైతుకు వర్తింపజేయాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, టీడీపీ మండల నాయకులు బత్తుల సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన పథకం 2018 డిసెంబర్ వరకు దరఖాస్తు చేసుకున్నవారికే ఇస్తోందన్నారు.2018 తర్వాత భూముల మార్పులు, చేర్పులు, వారసత్వంగా వచ్చిన, కొనుగోలు చేసుకున్న వారికి పీఎంకిసాన్ యోజన వర్తించడం లేదన్నారు.ఈ సమావేశంలో రైతులు ఎర్ర వెంకటేశం, బోయపల్లి రామలింగయ్య, గొరిగె కృష్ణ, స్కైలాబ్, నర్సింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

చట్టసభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

చట్ట సభలలో బీసీ లకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ సాధన సమితి సబ్‌కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి అడ్డగూడూరు మండలకేంద్రంలో శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లవుతున్నా బీసీలు ఇంకా పేదరికం, ఆకలి, నిరుద్యోగం, నయవంచన, దోపిడీకి గురవుతూనే ఉన్నారన్నారు.ఇంకా 27 కులాలు సంచారజాతులుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న స్థానిక, మున్సిపల్‌లో,జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేసి తమ సత్తా చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల ఇన్‌చార్జి పూజారి సైదులు, బాలెంల మల్లయ్య,పణికెర సత్యనారాయణ, తుప్పతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఫొటో బహూకరణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలోని మహ్మదాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఓబీసీ జిల్లా నాయకులు దండిక అశోక్‌యాదవ్ ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ ఐలయ్యను క్యాంపు కార్యాలయంలో కలిశారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన చిత్రాన్ని ఆయిల్‌పెంటింగ్ ఫొటో ఫ్రేమ్‌ను బహూకరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదాద్రి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి జిల్లా అభివృద్ధికి ప్రతినిత్యం ప్రజల మధ్యనే ఉంటానని తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం దూదివెంకటాపురం గ్రామానికి చెందిన ఏరోళ్ల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.వారి కుటుంబానికి ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) ఆదివారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.రాజపేట మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన పోకల బాలనరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.వారి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు మంత్రాల సుమన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వగల భిక్షపతి, వస్పరి పురుషోత్తం, శంకర్ , నర్సింహ, గణేష్ ,మూల హరినాథ్, గొడిశెల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట ఉన్నత పాఠశాల 1999-2000 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళనలనాన్ని ఆదివారం ఘనంగా ఉత్సాహంగా జరుపుకున్నారు.రాజపేటలోని చలిమిడి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు దాదాపు పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగింది.మొదటగా చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మచే గురువులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. విద్యార్థులు పూలు చల్లుకుంటూ వేదికపైకి ఆహ్వానించారు. విద్యార్థులు గురువులు ఉపన్యాసాలు కొనసాగాయి. సామూహికంగా భోజనాలు చేశారు. గురువులను పూలమాలలు, మెమొంటో, పుష్పగుచ్ఛం, చేనేత శాలువాలతో సత్కరించి మరోసారి ఆశీర్వాదం పొందారు.బల్ల దామోదర్, రాపోలు రామచంద్రారెడ్డి, వెంకటేశం, యాదగిరి,రేవతి, బాలాంజని,ఎడ్ల బిక్షం, డీకే యాదగిరి, వెంకటరెడ్డి, ఎండి గౌస్ మియా, రేకులపల్లి విఘ్నేశ్వర్‌రెడ్డి, కాసోజు బ్రహ్మచారి, వాచస్పతి, శ్రీమతి దాచేపల్లి శ్రీనివాస్, పెంట రమేష్, ఉప్పల రమేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 1999 - 2000 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు. మొదటగా చదువు నేర్పిన పాఠశాలను సందర్శించారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన బొంత సుధాకర్

నవతెలంగాణ-రాజపేట

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఆదివారం చల్లూర్ గ్రామస్తులు బొంత సుధాకర్ ఆధ్వర్యంలో కలిశారు. కొన్నేండ్లుగా చల్లూరు గ్రామంలో ,రెండు అంగన్వాడీ సెంటర్లు ఉండగా కొన్నేండ్ల నుండి ప్రవేటు భవనాల్లో కిరాయికి నిర్వహిస్తున్నారు. పిల్లలకు గ్రౌండ్ లేక బాత్రూమ్స్ లేక ఇబ్బంది పడుతున్నారని, రెండు సెంటర్లకు గాను పక్కా భవనాలు మంజూరు చేయాలని కోరారు. విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఇస్తానని మాట ఇవ్వడంతో రెండవ సెంటర్ తీన్మార్ మల్లన్న వారి నిధులలో మొదటగా ఒక భవనం ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బొంత సుధాకర్ ఓబీసీ సెల్ రాజపేట మండల అధ్యక్షులు, గంగు భవనంద్‌రెడ్డి, గడమల యాదేందర్, మీస కరుణాకర్, నంగునూరు నరేష్‌గౌడ్, చాడా బంగారి తదితరులు పాల్గొన్నారు.



1992-93 పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తోటి పూర్వ విద్యార్థులు, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న విషయాన్ని తెలుసుకొని, 1992-93 సంవత్సరానికి చెందిన, పూర్వ విద్యార్థులు, ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం వారి,వారి నివాసాల వద్ద మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పూర్వ విద్యార్థి మాధవికి రూ.42,500 ఆర్థికసాయం అందజేశారు. మరో పూర్వ విద్యార్థి లక్ష్మీ ప్రసన్నకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యేలుగల కుమారస్వామి, పాశికంటి కృష్ణ, గిరి, మహేందర్, చంద్రగిరి రమేష్, గాడిపెల్లి కృష్ణమూర్తి, బాల లక్ష్మీ , సరస్వతి, అరుణ, శాంత కుమారి, సుప్రాత్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లేపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం బొల్లెపల్లి ప్రాథమికఆరోగ్యకేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.శిల్పిని సందర్శించారు. వైద్య ఆరోగ్యశాఖ వైద్య సేవల పటిష్టం కోసం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ 14 రకాల డయాగ్నోస్టిక్ సేవలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శిల్పిని హెచ్ఐవీ స్క్రీనింగ్, కౌన్సెలింగ్ క్యాంపెనింగ్‌లో భాగంగా ప్రతి పల్లెదవాఖానలో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఒకవేళ పాజిటివ్‌గా తేలితే అలాంటి వారిని జిల్లాలోని వాలంటరీ కౌన్సెలింగ్ టెస్టింగ్ సెంటర్‌కు రెఫర్ చేస్తారని, అవసరమైన వారికి యాంటీరిట్రో వైరల్ ట్రీట్‌మెంట్ ఇప్పిస్తామని తెలిపారు.ప్రతి పల్లె దవఖానలో డయాగ్నోస్టిక్ టెస్ట్‌లు, హిమోగ్లోబిన్ టెస్ట్, హ్యూమన్‌క్రోయిక్ గోనడోట్రోపిన్, మూత్ర పరీక్ష, బ్లడ్‌షుగర్, మలేరియా పరీక్ష, హెచ్ఐవీ, డెంగ్యూ దృష్టా దృశ్య తనిఖీ - ఎసిటిక్ యాసిడ్ ఉప్పులో లోడీ కోసం పరీక్ష, మల కాలుష్య ప్రకటన కోసం నీటి పరీక్ష, క్లోరినేషన్ హెపటైటిస్ బి కోసం హెచ్బీఎస్ ఏజీ పరీక్ష ఫైలేరియాసిస్ (స్థానిక ప్రాంతాలు మాత్రమే) - సిఫిలిస్ కోసం రాపిడ్ టెస్ట్ కిట్, ఏఎఫ్‌టీ కోసం కఫం సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పల్లెదవాఖానాలు సోమవారం గర్భిణీ స్త్రీల పరీక్ష మంగళవారం వయోవృద్ధుల క్లినిక్ బుధ శనివారాల్లో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ప్రతి గురువారం బాలింతల సందర్శన, స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే తదితర కార్యక్రమాల్లో సేవలందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా యమిని శృతి పాల్గొన్నారు.

రైతు భరోసా లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

● రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్

రైతు భరోసా లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని వెంకిర్యాల గ్రామంలో రైతు సంఘం సభ్యత్వం కార్యక్రమాన్ని నిర్వహించి సభ్యత్వాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి ఇవ్వాలని దగ్గర రాష్ట్రంలో రైతుల వివరాలు ఉన్నప్పటికీ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అనడం కాలయాపన చేసేందుకే ఇది దారితీస్తుందని అన్నారు, వ్యవసాయ అధికారుల వద్ద వ్యవసాయ యోగ్యమైన భూములు వివరాలు ఉండగా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అనడం లబ్దిదారులను తగ్గించేందుకు జరిగే కుట్రలో భాగమేనన్నారు.షరతులు లేకుండా రైతులందరికీ రైతు భరోసా జనవరి 26 న చెల్లించాలన్నారు, రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళనలో భాగంగా మక్తనంతారం పై భాగంలో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటిని శుద్ధి చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 8న సంగేం బహిరంగ సభలో మాట్లాడిన విధంగా ముఖ్యమంత్రి వెంటనే పనులు ప్రారంభించి మూసీ నదిలో స్వచ్ఛమైన నీటిని పారించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని, భూ భారతి 2024 పేరు మార్పు చేసి చట్టాన్ని గవర్నర్ ఆమోదించి గజిట్ ప్రకటించిన తర్వాత ఈ చట్టానికి రూల్స్ రూపొందించాల్సిన ఉందని ఇందులో సాగుదారులు హక్కులు నమోదు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ భూ భారతి చట్టంలోని 23 సెక్షన్లలో ఎక్కడా పేర్కొనలేదన్నారు.సాదా బైనమాలను 2023 డిసెంబర్ 9న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి వచ్చిన దరఖాస్తులను ఆమోదించాలని తెలిపారు.అసైన్డ్ భూములను రెగ్యులర్ చేయాలన్నారు, ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని దేవాదాయ, ధర్మాదాయ వక్ఫ్ భూముల ను సాగు చేస్తున్న సాగుదారుల పేర్లు రెవెన్యూ రికార్డులో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, నాయకులు బోయిని బాలయ్య, గడికోట వెంకటేశం, ఆరే లింగం, మార్త భిక్షపతి, చెరుకు గణేష్, మార్త భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



అన్ని వర్గాలకు ప్రజా ప్రభుత్వంలో న్యాయం

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కాంగ్రెస్ పార్టీ నాయకత్వం లోని ప్రజాపాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు ఆదివారం బీర్ల నిలయంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి ఉంటుందన్నారు. కల్యాణలక్ష్మీ ద్వారా ఆడపిల్లలకు అండగా ఉంటున్న ప్రభుత్వం కాంగ్రెస్‌దేనన్నారు. ఈ సందర్భంగా ఆలేర్ నియోజకవర్గంలోని మండలాల ప్రజలకు మంజూరైన 50 కల్యాణ లక్ష్మి చెక్కులు 140 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినల చైతన్య, వైస్‌చైర్మెన్ పచ్చిమట్ల మదర్, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లిభరత్, ఎరుకల హేమేందర్ తదితరులు పాల్గొన్నారు.



రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన రాచకొండ కమిషనర్



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం రాచకొండ కమిషనరేట్ కమిషనర్ సుధీర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

వీర శైవ లింగాయత్‌లను ఓబీసీలో చేర్చాలి

వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్

నవతెలంగాణ-రామన్నపేట

వీర శైవ లింగాయత్ లింగ బలిజలను ఓబీసీలో చేర్చాలని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండలకేంద్రంలో ఆ సంఘం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరేశైవ లింగాయత్ లింగ బలిజలను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు జుడుగుల ఆడవప్ప, పురాణ మఠం మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు మోకాళ్ళ వీరేష్, అమిరిశెట్టి భద్రయ్య, రామ్ శివకుమార్, గోధుమల సంగప్ప, బాపూరి మల్లికార్జున్, ఆళ్ల బాలకృష్ణ, పొగాకు కొండయ్య, ఏనుతుల రమేష్, పల్లం మనోజ్ కుమార్, భద్రప్ప, అన్నపూర్ణ, భాగ్యమ్మ, సరిత, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థాయి క్రీడల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని టేకులసోమారంకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కాంగ్రెస్ నాయకులు చేగూరి మల్లేశం సౌజన్యంతో సంక్రాంతి సంబురాలలో భాగంగా ఈ నెల 12 నుండి 15 వరకు నిర్వహించనున్న క్రీడల పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. క్రీడలలో గెలుపొందిన వారికి మల్లేశం సౌజన్యంతో బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఆసక్తి కలవారు మల్లేష్ యువసేన సభ్యుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పార్టీలకతీతంగా ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



19న శ్రీ వాణి విద్యాలయం స్వర్ణోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని శ్రీ వాణి విద్యాలయం స్థాపించి 50 ఏండ్లు పూర్తయిన సందర్భంగా జనవరి 19న ఆదివారం స్వర్ణోత్సవ వేడుకలు భువనగిరి న్యూ వివేరా వి కన్వెన్షన్‌లో నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఆదివారం శ్రీ వాణి విద్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.పూర్వ అధ్యాపకులు, పూర్వ పాలకమండలి సభ్యులను ఘనంగా సత్కరించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.1974 నుండి 2024 వరకు దేశ, విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఆహ్వానించి స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు.ఈ పాఠశాలలో చదువుకొని ఎంతోమంది విద్యార్థులు అభ్యున్నతిని సాధించారని, వారందర్ని కలిసి తమ పూర్వ అనుభవాలను గుర్తు చేసుకునే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పలు సాంస్కృతిక అంశాలు, సరదా ఆటలు ఆడడం వంటివి ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. హాజరైన పూర్వ విద్యార్థులంతా పరస్పరం ఆత్మీయతతో ఒకరికొకరు పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జగన్మోహన్‌రెడ్డి పడమటి, డాక్టర్ గంజి రమేష్, దొంత లక్ష్మణ్,మధు, లక్ష్మీరెడ్డి,సతీష్, నందు, శేషగిరిరావు, మంచికంటి మనోహర్, అడ్డగట్ట వెంకటేష్, కాచం రాము, బెలిదే గణేష్, డోగిపర్తి ఓం ప్రకాష్, పొద్దుటూరి నాగేందర్, జి.మల్లికార్జున్ సదానందం, డాక్టర్ శ్రీవాణి, ఆశాలత, వినోద్ శిరీష పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని గోపరాజుపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం లలిత భర్త కాంగ్రెస్ నాయకులు నీలం బాబురావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం వారి కుటుంబానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఏర్పాటుచేసిన రూ.25 వేల ఆర్థికసాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, కంకల కృష్ణయ్య, కాసుల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, సామ రామ్‌రెడ్డి, ఆరూరి నరసింహ, కొండూరు భాస్కర్, సలిగంజి బిక్షపతి, పులగూర్ల లింగారెడ్డి, పాలకూర మల్లేశం, చిల్లర స్వామి,గాజుల ఆంజనేయులు ,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-2025 క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-తుర్కపల్లి, బొమ్మలరామారం



నూతన సంవత్సరం 2025 సంబంధించిన నూతన క్యాలెండర్ ను ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సమస్యలు పరిష్కరించే దిశగా ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ధనావత్ శంకర్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడా భాస్కర్ రెడ్డి, సముద్రాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియా, యంగ్ లీడర్‌షిప్ కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బండ సోమవారం గ్రామంలో యంగ్‌ఇండియా యంగ్ లీడర్షిప్, వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్‌జీఓఆర్గనైజేషన్ శనివారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావ రాజ్‌కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో యువత వారి లక్ష్యాలు సాధించడానికి కావాల్సిన దిశా ,నిర్దేశాన్ని ఇస్తూ వారి ఎంచుకున్న రంగంలో రాణించ డానికి కృషి చేస్తుందనారు. అనంతరం ముఖ్య అతిథి మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్‌గౌడ్ మాట్లాడుతూ యువత అభివృద్ధి దేశ అభివృద్ధి అని యువత చెడు మార్గాలు వీడండి అని అన్నారు. అనుకున్న లక్ష్యాలు సాధించండని అని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంబోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్‌రెడ్డి, కోశాధికారి నిలుగొండ వెంకట రాజు, కార్యనిర్వాహక సభ్యులు సంపత్ కుమార్‌గౌడ్, గాజుల వెంకటేష్, శ్రవణ్‌రెడ్డి దంతూరి శ్రీనివాస్‌గౌడ్, యువకులు పాల్గొన్నారు.



ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షునిగా కొండల్

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణ ప్రయివేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ నూతనగా పాలకవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలకవర్గం ముఖ్య సలహాదారులుగా ఇట్టబోయిన శివశంకర్, కొండమడుగు బాలరాజు, గౌరవ అధ్యక్షులుగా తాడూరి మల్లేష్ , ఎంగి సత్యనారాయణ, అధ్యక్షులుగా కారు పోతుల కొండల్, ప్రధాన కార్యదర్శిగా నారి కడప నర్సింగరావు, కోశాధికారులుగా దాకూరి దేవేందర్, బొమ్మగాని నరేందర్, ఉపాధ్యక్షులుగా దేశ నాయక్, ఎంగి పాండు సహాయ కార్యదర్శులుగా చింతల కిషోర్ ఎండి ఆజామ్ కార్యవర్గ సభ్యులుగా బైరు సుధాకర్, బూఖ్య సుధాకర్ నాయక్ కూతురు స్వామి, ఎం. డి, వసీమ్, మల్లికార్జున్‌ను ఎన్నుకున్నారు.

డాక్టర్ ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవి జ్ఞాపకార్థం క్రీడలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గస్థాయి ప్రభుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాలల క్రీడోత్సవాలను ఆలేరు మండల కేంద్రంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని ఆదివారం క్రీడల నిర్వాహకులు చదును చేయించారు. ఆరుట్ల ఫౌండేషన్ చైర్మెన్ సుశీలదేవి మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని, క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగంలో బాలబాలికలకు క్రీడలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కట్ట నర్సింహారెడ్డి 36వ వర్ధంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో సీపీఐఎంఎల్ ఎన్‌డీ ఆర్ ఆధ్వర్యంలో ఆదివారం టంగుటూరు గ్రామ సర్పంచ్ కట్ట నరసింహారెడ్డి 36వ వర్ధంతిని పార్టీ గ్రామ నాయకులు కడకంచి రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు. పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కోలా అనిత జెండా ఆవిష్కరించారు. కొత్తపేట చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి 2 నిమిషాలు మౌనంపాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈఎంఎస్ నాయకులు జన్నె మల్లేష్, వస్పరి బాలమల్లేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంగ రవి, పంగ అంజయ్య, వరలక్ష్మి, నాగరాజు, స్వామి, లక్ష్మి నర్సయ్య, గనేశ్, అంజయ్య, మల్లయ్య, సాయిలు, లక్ష్మయ్య, యాదయ్య, సునీల్,సత్తయ్య పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) నాయకులు కృష్ణయ్య మృతి

నవతెలంగాణ-మునగాల

మండలంలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) కార్యకర్త బండి కృష్ణయ్య (అలియాస్ రష్యా) (70) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన భౌతికాయంపై పార్టీ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు కృష్ణయ్య చిన్నతనం నుంచే ప్రతి సందర్భంలోనూ సోవియట్ రష్యా అక్కడి కమ్యూనిస్టు నాయకుల గురించి ప్రజలకు గొప్పగా చెప్పుతూ ప్రచారం నిర్వహించేవారు. దీంతో ఆయనను రష్యా నాయకుడని సరదా పిలుచుకునే వారు. ఆయన పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని కొనియాడారు. ఆయన మృతి పార్టీ, ప్రజా సంఘాలకు తీరని లోటన్నారు. భౌతికాయాన్ని సందర్శించిన వారిలో పార్టీమండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, నందిగామ సై దులు,మాజీ సర్పంచ్ రావులపెం ట వెంకన్నఆర్ బ్రహ్మం, అంజయ్య, లింగయ్య, సైదులు, నాగరాజు ఉన్నారు.



రేషన్ షాపుల్లో సన్నబియ్యానికి లైన్ క్లియర్

- ఖరారు కానీ ముహూర్తం
- సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్‌కు చెక్
- జనవరి 26 నుండి నూతన రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరకాలం అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్గం ఆమోదం తెలిపింది. పేదలకు సైతం రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకం నెరవేర్చడం కోసం ఆ దిశగా అడుగులు మొదలుపెట్టింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి కార్డుదారునికి ఒక్కో కుటుంబ సభ్యులకి 6 కిలోల చొప్పున ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేస్తున్నారు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రేషన్ కార్డులు ఇలా ..

నల్గొండ జిల్లాలో. మొత్తం కార్డులు 466012 లబ్ధిదారులు . 1392006 యూనిట్లు తెల్ల రేషన్ కార్డులు 435699, అంత్యోదయ 30250, అన్నపూర్ణ 63మొత్తం



466012 ఉన్నాయి ఉన్నాయి.సూర్యాపేటజిల్లాలో 610 రేషన్ కార్డులు ఉన్నాయి.వీటి పరిధిలో మొత్తం 19,826 అంత్యోదయ,3,04,363 ఆహారభద్రత, 36 అన్నపూర్ణ రేషన్ కార్డులున్నాయి. వీరికి 59.51.351 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెలా అందజేస్తున్నారు.

ఖరారు కానీ ముహూర్తం..

సంక్రాంతి నుంచే సన్నబియ్యం పంపిణీచేయాలని రాష్ట్ర



ప్రభుత్వం భావించింది. కానీ వానాకాలంలో రైతుల నుంచి సేకరించిన.సన్నవడ్లను కనీసం రెండు మూడు నెలలైనా మాగనిచ్చిమిల్లింగ్ చేస్తేనే బియ్యం బాగుంటాయని నిపుణులు సూచించడంతో.. రెండు నెలల తర్వాతే సన్న వడ్లను మిల్లింగ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ నేపథ్యంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడానికి కొంత సమయం పడుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మంత్రివర్గంలో చర్చించిన అనంతరం ఉగాది (మార్చి నెలాఖరు) నుంచి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించే అవకాశం ఉందని పేర్కొంటున్నాయి.సన్న ధాన్యాన్ని క్వింటాలు రూ.500 బోనస్ఇచ్చి సేకరిస్తున్న ప్రభుత్వం.. ఆ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి రేషన్ దుకాణాల ద్వారా లబ్ధి చేకూర్చనున్నారు.

సన్న బియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్‌కు చెక్

రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడంతో బ్లాక్ మార్కెట్‌కు వెళ్తున్న రేషన్ బియ్యానికి చెక్ పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు.దొడ్డు రకం బియ్యం పంపిణీ చేయడంతో ఆ బియ్యాన్ని తినలేక పది రూపాయలకు కిలో చొప్పున బయటికి అమ్ముకోవడం అధికారులు వాటిని నిఘా పెట్టి సిజ్ చేయడం కేసులు బుక్ చేయడంసర్వసాధారణంగా జరుగుతుంది. సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రతి ఒక్కరు ఇంట్లో తినడానికి ఇష్టపడతారని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో నాణ్యమైన బియ్యం రూ.60 నుంచి 70 రూపాయల వరకు ధర పలుకుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం పండించిన కొత్తవి సన్నబియ్యం క్వింటాల్ రూ.5వేల నుండి రూ6వేల వరకు ధర పలుకుతుంది. ఉచితంగా రేషన్ కార్డు ద్వారా బియ్యం పంపిణీ చేస్తే మధ్యతరగతి కుటుంబాలకు డబ్బును ఆదా చేసిన వారవుతారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

26 నుంచి రేషన్ కార్డుల జారీ పక్రియ ప్రారంభం..

పదేండ్లుగా నూతన రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నా లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కలిపిస్తూ ఈనెల 26 నుండి జారీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది క్రితం ప్రజా పాలన సమావేశాలు ఏర్పాటు చేసి ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగే సంవత్సరకాలం అయినప్పటికీ ఇప్పటివరకు నూతన రేషన్‌కార్డుల లబ్ధిదారుల గుర్తింపు నూతనకార్డుల పంపిణీ వ్యవహారాన్ని మొదలుపెట్టలేదు. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందంటూ వస్తున్న వార్తలతో నూతన రేషన్ కార్డుల వ్యవహారం తెరపైకి వస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా నూతన రేషన్‌కార్డులను పంపిణీ చేయలేదు.కంటి తుడుపు చర్యగా మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా కొంత మంది లబ్ధిదారులకు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారు. ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కార్డు జారీ చేయలేదు.దీంతో ఉమ్మడినల్లగొండ జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డులకు రెట్టింపుగా దరఖాస్తులు చేసుకున్నట్టు తెలుస్తుంది.

సూర్యాపేట జిల్లాలో 28,387 దరఖాస్తులు పెండింగ్

జిల్లాలో 23 పట్టణ,గ్రామీణ మండలాలున్నాయి. వీటి పరిధిలోని 2021 ఫిబ్రవరి మాసం వరకు పేదలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది.అధరాల అధికారులు ఆ సందర్భంగా ఫిల్టర్ చేశారు. కానీ కార్డుల జారీని మాత్రం చేయలేదు. ఆ సందర్భంగా జిల్లాలో మొత్తం 28,387 మంది నూతనంగా రేషన్ కార్డుల కోసం గత 2021 ఫిబ్రవరి మాసం వరకు దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో నూతన కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులు 23,836 మందికాగా, మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నవి 3900 దరఖాస్తులు ఉన్నాయి. ఇక మొత్తం 28,387దరఖాస్తులు ఇన్‌స్పెక్టర్ స్థాయిలో 13,854 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.ఇక తహసీల్దార్, ఏఎస్‌ఓ స్థాయిలో 1,515, డీఎస్‌ఓ పరిధిలో 8,234 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.కానీ తర్వాత ఆన్‌లైన్, మీసేవ కేంద్రాల్లో కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు చేసుకున్నారు.

ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ చేసే సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

- సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి
- ఎస్పీ శరత్ చంద్రపవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సైబర్ నేరగాళ్ళు స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ పెట్టుబడి పేరుతో పలు యాప్‌లు డౌన్‌లోడ్ చేయించి ప్రలోభ పెట్టి బ్యాంకు అకౌంట్ నుండి సర్వం దోచేస్తారు.. జాగ్రత్త. అని ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా ప్రజలను అప్రమత్తం చేశారు.ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నల్గొండ 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన చోటు చేసుకుంది. సైబర్ నేరం గురించి వివరిస్తూ ఒక బాధితుడుకి సుమారు 2 కోట్ల రూపాయలు స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్మెంట్ చేయించి నకిలీ అధిక లాభాన్ని చూపి సైబర్ నేరగాళ్లు మోసగించారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ను ఆసరాగా చేసుకుని చెప్పే మాటలు , పంపే మెసేజ్ లు నమ్మి మోసపోవద్దని, సంఘటన జరిగిన వెంటనే సైబర్ నేరాలపై 1930 కి కాల్ చేయడం లేదా https://www.cybercrime.gov.in వెబ్సైట్ లో నమోదు చేయడం లేదా మీ దగ్గరిలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు.



ఆందోల్ మైసమ్మ,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన నూతన పాలకవర్గాలు నియామకం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని దండుమల్కాపురం ఆందోల్ మైసమ్మ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాలకు నూతన పాలకవర్గ కమిటీలను శనివారం విడుదల చేసిందని ఆలయ అధికారులు తెలిపారు. అందోల్ మైసమ్మ దేవాలయం నూతన చైర్మెన్‌గా చిలుకూరి మల్లారెడ్డి డైరెక్టర్లుగా బుర్ర స్వామి,అత్తాపురం అంజిరెడ్డి,చిట్టెంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, సోమ రాఘవేందర్‌రెడ్డి, చేపూరి మహేష్, సంగెం యాదమ్మ,ఎలువర్తి రవీందర్, ఫక్కీరు గణేష్‌రెడ్డి, గుండ్ల అశోక్, ఇడ్డుల లింగస్వామి, ఎల్లంకి రమేష్,పబ్బు కిరణ్ గౌడ్ నియమితులయ్యారని తెలిపారు. నూతన చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి నవతెలంగాణతో మాట్లా డుతూ ఆందోల్ మైసమ్మ దేవాలయాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మెన్‌గా మల్కాజ్గిరి బాబు డైరెక్టర్లుగా ముదిగొండ రమేష్ నిల్లికంటి హరి ప్రసాద్ మీసాల బాలమణి బొమ్మిరెడ్డి లింగారెడ్డి ఎక్స్ అఫిషియో సభ్యులుగా పెద్ది శ్రీధర్ బాబు పూజారిని నియమించారని ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి మోహన్‌బాబు తెలిపారు.



డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గించొచ్చు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మొట్ట మొదటిసారిగా నల్గొండ జిల్లాలో జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకుగాను డ్రైవర్లకు దాబాల వద్ద ఉచిత కంటి పరీక్షలతో పాటు, కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.ఆదివారం ఆయన చిట్యాల మండలం, వట్టిమర్తి వద్ద ఉన్న డూన్ పంజాబీ దాబాలో రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా డ్రైవర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ఉచిత కంటిపరీక్షల కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రపంచంలోనే భారత దేశంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.తెలుగు రాష్ట్రాల్లో సైతం ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రతిరోజు 70 నుండి 80 వేల వాహనాలు తిరుగుతాయని ఈ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు మొట్టమొదటిసారిగా ఎవరు చేపట్టని విధంగా వినూత్నంగా డ్రైవర్లకు దాబాలోనే కంటి పరీక్షలు నిర్వహించి ఎవరికైనా దృష్టిలోపం ఉన్నట్లయితే తక్షణమే అద్దాలు ఇచ్చే విధంగా జిల్లా యంత్రాంగం, పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నదని, ఇందుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లను అభినందించారు.రహదారి ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, కుటుంబాలు వీధిన పడతాయని, ప్రాణాలు కాపాడే ఒక మంచి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గంటల తరబడి దూరప్రాంతాల నుండి భారీ వాహనాలను నడిపే డ్రైవర్లు నిర్లక్ష్యం వల్ల, అలాగే సమయా భావం, సరైన డబ్బులు లేకపోవడం వంటి కారణాలవల్ల కంటిచూపును నిర్లక్ష్యం చేస్తారని, ఎవరికైనా దృష్టిలోపం ఉన్నట్లయితే దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ,ఈ ప్రమాదాలను తగ్గించాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. చిట్యాల, నార్కట్పల్లి పరిధిలో ఎక్కువ ప్రమాదాలు జరిగేందుకు యాక్సిడెంట్ స్పాట్స్ ఉన్నాయని, విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిని ఆరు లైన్ల రహదారిగా మార్చేందుకు మే చివరినాటికి టెండర్లు పూర్తిచేసి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రెండు సంవత్సరాలలో ఆరు లైన్ల పనులను పూర్తి చేస్తామని తెలిపారు.ఆర్టీసీ డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని ,ట్రాఫిక్ భద్రతలను పాటించాలని, సిగ్నల్ వద్ద నియమాలను తూ.చా తప్పకుండా అమలు చేయాలని సూచించారు. వట్టిమర్తి దగ్గర ఏర్పాటు చేసినట్లుగానే కోదాడ, మిర్యాలగూడలలో సైతం ఇలాంటి ఉచిత కంటి పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. డ్రైవర్లు, వాహనదారులు, ప్రజలు రహదారి నియమాలను పాటిస్తే 70 శాతం ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ప్రమాదాల నివారణకు ఉద్దేశించి ఏర్పాటు చేస్తున్న ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాలకు ప్రతీక్ ఫౌండేషన్ తరపున అవసరమైన సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు.ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపట్టడం వల్ల ప్రజలను కాపాడిన వారు అవుతారని అన్నారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ లారీ డ్రైవర్లు దూర ప్రాంతాల నుండి ప్రయాణం చేస్తూ గంటల తరబడి వాహనాలు నడుపుతుంటారని, సమయం లేకపోవడం, అలాగే సరైన పరీక్షలు నిర్వహించుకోనేందుకు అవకాశాలు లేకపోవడం ,డబ్బు లేకపోవడం వంటి కారణాలవల్ల డ్రైవర్లు దృష్టిలోపంతో వాహనాలు నడిపినప్పుడు ప్రమాదాలు జరుగుతాయని ,దీనివల్ల డ్రైవర్ల ప్రాణాలతో పాటు, ఇతర ప్రాణాలకు ముప్పు ఉందన్నారు. ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహన డ్రైవర్లు, దూర ప్రాంతాల నుండి వచ్చే వారి ఉపయోగార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.2023 లో నల్గొండ జిల్లాలో 58 హాట్స్పాట్ కేంద్రాలు ఉండగా, ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల వాటిలో 17 తగ్గించామన్నారు. జిల్లాలో ప్రతి సంవత్సరం 800 వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ దూరం చూపు ,దగ్గర చూపు సమస్యలు ఉండడం,నిరంతరం విధుల్లో ఉంటూ సమయం లేక కళ్లను పరీక్షించుకోలేక, దృష్టిలోపం వల్ల డ్రైవర్లు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి,ఆర్డీవో లావణ్య,ఆర్డీఓ అశోక్‌రెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి,చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, చిట్యాల తహసీల్దార్ జి.కృష్ణానాయక్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి,చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఏఎంసీ చైర్మెన్ కాటం వెంకన్న,పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్,కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య,కోనేటి కృష్ణ రెముడాల లింగస్వామి, నాయకులు పందిరి శ్రీనివాస్,ఎద్దులపురి కృష్ణ,ఏర్పుల పరమేష్,జనగాం రవీందర్‌గౌడ్,కొనేటి యాదగిరి,అంతటి నరసింహ, మారగొని అంజనేయులు గౌడ్, జనగాం రవీందర్, కొసనం అశోక్, జీట్ట చంద్రకాంత్, సల్లరాజు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



రఘునాథపురం పద్మశాలి సంఘం అధ్యక్షుడు, పాలకవర్గాన్ని సన్మానించిన బుడిగే

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామ శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బింగి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా కటకం నగేష్, ఉపాధ్యక్షులు అడెపు సత్యనారాయణ, బింగి నగేష్ కార్యదర్శులుగా గంజిపాండు, అడెపు భాస్కర్, కార్యవర్గ సభ్యులను కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగెపెంటయ్యగౌడ్ సన్మానించారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్, కటకం పెద్దవెంకటేశం, బల్ల మురళి, బొమ్మ నరేష్,బింగి శివరాజ్, బింగి సత్యనారాయణ, బింగిగణేష్, శ్యామల, భాస్కర్,కటకంపాండు, వంగవాసు, గుర్రం సిద్ధిములు, బొద్దులవెంకటేష్, కటకంశివ, గోలి కిరణ్ పాల్గొన్నారు.



బీజేపీ పట్టణ అధ్యక్షునిగా సాధనబోయిన శంకర్

నవతెలంగాణ-రాజపేట

బీజేపీ పట్టణ అధ్యక్షులుగా సాధనబోయిన శంకర్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన్ను పలువురు శాలువాతో సత్కరించి అభినందించారు.పార్టీ అభివృద్ధికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తారని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, మాజీ అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి, ఎక్కల దేవి శ్రీహరి, జెన్నసిద్ధులు, కుమ్మరి లక్ష్మణ్, శ్రీనునాయక్, కోయఉపేందర్, మధు,బీరయ్య, బిర్రుసురేష్ తదితరులున్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హమాలీ కార్మికుల రక్షణ శ్రేయస్సు కొరకు , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి కల్లూరి మల్లేశంప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో సీఐటీయూ సభ్యత్వ క్యాంపియన్‌లో భాగంగా హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం, నిత్యావసర సరుకులు ఎగుమతి, దిగుమతులలో హమాలీ కార్మికులు రక్తాన్ని చెమటగా మార్చి కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు కార్మికుల శ్రమను గుర్తించడం లేదని విమర్శించారు.రవాణా లోడ్ వేసే, దించే క్రమంలో , దూర ప్రాంతాలనుండి పని ప్రదేశాలకు , నివాసాలకు చేరుకునే సందర్భాలలో , పని ప్రదేశాలలో కార్మికులకు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ సహాయం లేక కుటుంబాలు విధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల తరహాలో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద భీమా సౌకర్యం రూ.20 లక్షలు కల్పించాలని , రూ.10 లక్షల వైద్య సదుపాయం కోసం భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాలలో సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు మొరిగాడి రమేష్, మండల కన్వీనర్ సంగి రాజు ,ఆలేరు బజారు హమాలీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అంగిరేకుల సత్యనారాయణ, జగన్,గొలనుకొండ హమాలీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలయ్య, బాకీ యాదగిరి , హమాలీ యూనియన్ నాయకులు మద్దెబోయిన ఉప్పలయ్య ,ఎగ్గిడి ఐలయ్య , కట్కూరి బాలరాజ్, శివ, స్వామి, ప్రభాకర్, బండి సిద్దులు , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన ఘనత సావిత్రిబాయి పూలేది

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలోని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన ఘనత సావిత్రిబాయిపూలేదే అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. పీపుల్స్ ఎడ్యూకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాళ్ళకు సావిత్రిబాయిపూలే అవార్డులు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతోనే మహిళలు చైతన్యం చెందుతారని భావించిన మహాత్మాజ్యోతిరావు పూలే తన సతీమణి సావిత్రిబాయికి విద్య నేర్పించి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దాడన్నారు. తాను నేర్చుకున్న విద్యను మహిళలకు నేర్పుతూ వారిలో నిరక్షరాస్యతను సావిత్రిబాయిపూలే పారదోలిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీఠ వేసిందని అన్నారు. పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించి మహిళాభ్యున్నతికి కృషి చేసిందన్నారు. ఒక జనరల్ స్థానంలో ఎస్సీ మహిళను అయిన తనను మున్సిపల్ చైర్పర్సన్ గా చేసిన అభినవ అంబేద్కరుడు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ ఎడ్యూకేషన్ సొసైటీ అధక్యక్షులు జంగం కరుణాకర్, కోశాధికారి చింతపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు చంద్రయ్య, పూర్వ అధ్యక్షులు అనుములపురి జానకిరాములు, బొల్లెద్దు వెంకన్న, సభ్యులు పెరుమాళ్ళ శ్రీనివాస్, వీర్లాల వేణుబలరాం, బొల్లెద్దుదశరథ, బొల్లెద్దు బుచ్చిరాములు పాల్గొన్నారు.



షరతుల్లేకుండా రైతు భరోసా అందించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రైతులకు షరతులు లేకుండా రైతుభరోసా విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక వివిఎస్ భవన్లో బోల నాగేంద్ర అధ్యక్షతన జరిగిన త్రీటౌన్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని పేర్కొన్నారు. షరతులు లేకుండా రైతు భరోసా విడుదల చేయాలని కోరారు. ఇల్లు, భూమిలేని పేదలకు 12000 వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, త్రీ టౌన్ కార్యదర్శి చిట్లంకి యాదగిరి, కమిటీ సభ్యులు పందిరి సత్యనారాయణ రెడ్డి, మేకనబోయిన సైదమ్మ, తీగల లింగయ్య, నల్ల మేకల అంజయ్య, కామల్ల లింగయ్య, ఉయ్యాల పారిజాత తదితరులు పాల్గొన్నారు.

'ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

నిరుపేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సువెన్ ఫార్మా హెచ్.ఎం.రమేష్ బాబు అన్నారు. ఆదివారం స్థానిక భరోసా సెంటర్లో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సువెన్ పరిసర ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాల్లో ఉండే పెద్దసుపత్రులకు వెళ్ళే అవసరం లేకుండా అక్కడి ఆసుపత్రి వైద్యబృందంచే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ప్రతి నెల ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ శిభిరంలో గైనకాలజీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీతో పాటు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నీలాబాయి లింగానాయక్, సీఎస్ఆర్ ఇంచార్జి పిఎస్ఎన్.మూర్తి, హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, మెయింటెనెన్స్ పి.జె.రైడ్, ఇహెచ్ఎస్ పి.వి.రమణ, ప్రొడక్షన్ ఎం.వి.రమణ, డీవీఎస్, అడ్మినిస్ట్రేషన్ సైదులు, విజయ చక్రునాయక్, జీవన్, శంకర్ నాయక్, శివరాంనాయక్, లింగానాయక్ తో పాటు సువెన్ హెచ్ఓడిలు, ఉద్యోగులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందజేస్తాం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పేదల ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు ఆదివారం పోచంపల్లి మున్సిపల్ పట్టణ పరిధిలోని .రెండోవార్డులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వాటి స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వలేదదన్నారు. నల్ల కలెక్షన్లు కరెంటు, సీసీరోడ్లు లేవన్నారు. డోర్లు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. భువనగిరి.నియోజకవర్గంలో సుమారు 660డబుల్ బెడ్రూమ్ఇండ్లుఉన్నాయని హౌసింగ్.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి నిధులు తెచ్చి మౌలిక వసతులు కల్పించి అర్హులైన పేదలకు ఇండ్లు ఇంటి నెంబర్ మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు.బసవలింగేశ్వర కాలనీకి సంబంధించిన సమస్యలను కాలనీవాసులతో అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, రోడ్లతో పాటు మౌలిక వస్తువులు కల్పించడానికి కృషి చేస్తారని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడక వెంకటేశం మరి నరసింహారెడ్డి, నల్లలక్ష్మణ్ కొమ్ములక్ష్మణ్,కుమార్, లింగస్వామి, కాలనీవాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆది మహావిష్ణు వార్షికోత్సవాల కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం శ్రీ ఆది మహావిష్ణువు బ్రహ్మోత్సవాలను ఈనెల 7 నుండి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని ఆ దేవాలయ చైర్మెన్ వరకాంతం జంగారెడ్డి తెలిపారు.తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆదివారం ఆయన విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సాహ కమిటీ చైర్మెన్ పన్నాల రాజురెడ్డి,బొక్క భీమ్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆది మహావిష్ణువు ఉత్సవాలను తిలకించాలని తెలిపారు.

ఉచిత వైద్య పరీక్షలు మందులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో అభయ ఆస్పత్రి వైద్య బృందంచే ఆదివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, పలు రకాల మందులను పంపిణీ చేశారు. ఉపేందర్‌రెడ్డి సొంత నిధులతో షుగర్ లెవెల్స్, పరీక్షల పరికరం బీపీ లెవల్ పరీక్షా పరికరం అందజేశారు. ప్రజలు నిరంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచన మేరకు మందులు, ఆరోగ్య వ్యాయామము చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండ్రు జహంగీర్, శ్రీశైలం, నర్సిరెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా పాండురంగ భజన మండలి స్వర్ణోత్సవాలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాలలో భాగంగా రెండు రోజులుగా నిర్వహించిన తెలుగు ఉమ్మడి రాష్ట్రాల స్థాయి భజన పోటీల్లో భాగంగా 50 భజన బృందాలు పాల్గొన్నాయి.అందులో ఫైనల్ రౌండ్‌కు 12 చేరుకున్న ఇందులో ప్రథమ బహుమతివీరభద్ర భజన మండలి ,రామచంద్రపురం వనపర్తి ద్వితీయ బహుమతి, వీరప్రతాప్‌మారుతి భజన మండలి యాదగిరిగుట్ట తృతీయ బహుమతి శ్రీ వెంకటేశ్వర భజన మండలి వనస్థలిపురం బహుమతులతో పాటు నాలుగు కౌన్సిలేషన్ బహుమతి ఒక్కొక్కటి రూ.5000 చొప్పున ప్రశంసాపత్రంతో పాటు నగదు అందజేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు.గరికపాటి నరసింహారావు ప్రవచనమృతంతో ప్రజలను ఆకట్టుకున్నాయి. భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని బహుమతి ప్రదానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు,ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జనవరి 06, 2025 | www.navatelangana.com



వికలాంగుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ పట్టణ వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు ఆకుల రాము అధ్యక్షతన ఆదివారం పట్టణ వికలాంగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం, నూతన సంవత్సర క్యాలెండర్ 2025 పంపిణీ కార్యక్రమం, స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కుక్కడపు రామ్మోహన్ రావు, దామెర అనంతలక్ష్మి (పీహెచ్ఎన్ఓ) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రామ్మోహన్‌రావు మాట్లాడుతూ సమాజంలో వికలాంగులను గౌరవించాలని వారిని కించపరచవద్దని వికలాంగులను ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మన్యం వీరాంజనేయులు కార్యదర్శి ఖాదర్, మండల కన్వీనర్ ఇందిరాల పిచ్చయ్య, పొనుగుపాటి లక్ష్మణరావు కాలం శ్రీనివాస్ అసోదు శ్రీనివాస్ ములకలపల్లి శ్రీను చేజర్ల వెంకటేశ్వర్లు వల్లెపు రామకృష్ణ చింతిరాల వెంకటేశ్వర్లు వల్లేపు రూపా రాణి ఎర్రగడ్డ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే టీఎస్‌యూటీఎఫ్ లక్ష్యం

నవతెలంగాణ-మోతె



ఉపాధ్యాయుల సంక్షేమమే టీఎస్‌యూటీఎఫ్ లక్ష్యమని ఆ సంఘం జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ప్రధాన కార్యదర్శి డిలాలు అన్నారు. గురువారం మండల పరిధిలోని మామిళ్లగూడెం జిల్లా పరిషత్ పాఠశాలో టీఎస్ యుటిఎఫ్ డైరీని క్యాలెండర్ ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి నిర్మల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కార్యదర్శులు ఏ సీనయ్య, డి నరేందర్, జి వెంకట నరసింహారావు, పి నళిని, ఎం యాదయ్య, బీ చాంప్ల, టి సంధ్య, కవిత, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

- ఆరు గ్యారంటీలు అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి రైతు ఆత్మీయ భరోసా కింద 12 వేలు, భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా ఏటా రూ.12 వేలు, రేషన్ కార్డు లేని నిరుపేదలకు రేషన్ కార్డులు అందిస్తామని ప్రభుత్వ ప్రకటించిందని తెలిపారు. రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని కానీ రూ.12 వేలు ఇస్తామనడం సరికాదన్నారు. ఇప్పుడు ఇచ్చే మాటలు ప్రకారమైన కచ్చితంగా జనవరి 26 నుండి అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ పథకాల అమలు కోసం షరతులు పెట్టకూడదని ఎలాంటి కోతలు లేకుండా అందరికీ పథకాలు అందే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా గతంలో పెండింగ్లో ఉన్న రుణమాఫీ కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన బోనస్ కూడా వారి ఖాతాలో జమ చేయాలని కోరారు. ఎంతోమంది పేదలు ఇళ్లస్థలాలు, ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే వీరందరికీ సొంత ఇంటి కల నెరవేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయని, వాటిని వెంటనే మరమత్తులు చేసి, అక్కడ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలను గుర్తించి వెంటనే వారికి పంపిణీ చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వివక్ష చూపకూడదని పార్టీలకతీతంగా, నిష్పక్షపాతంగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. మహిళలకు 2500 ఇవ్వాలని, బస్సుల సంఖ్య పెంచాలని, పెన్షన్ కూడా నాలుగు వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పేదలకు అన్యాయం చేస్తే ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశురాములు, రొండి శ్రీనివాస్,చౌగాని సీతారాములు, భవాండ్ల పాండు, జాతంగి సైదులు,కోడి రెక్క మల్లయ్య పిల్లుట్ల సైదులు, శ్రీనివాస్ రెడ్డి, చౌగాని వెంకన్న, కోటిరెడ్డి, రామకృష్ణ, సైదులు, లింగయ్య, రాంరెడ్డి, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులను గుర్తించి వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ పిలుపు మేరకు మండలంలోని అలగడప, కొత్తగూడెం, లావుడి తండాలో అసంపూర్తిగా ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల హామీ అమలుకు నోచుకోలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి వారికి ఇవ్వాలన్నారు. 90 శాతం పూర్తయిన ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా రాజకీయాలకు అతీతంగా వెంటనే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి ఇవ్వకపోతే పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవినాయక్, మండల నాయకులు గూడా నాగేంద్ర ప్రసాద్, గోవిందరెడ్డి, కోన్ రెడ్డి వెంకటరెడ్డి,, శాఖ కార్యదర్శి పట్టేటి వెంకటయ్య, బాచాబోయిన పాపయ్య, గండేలా శ్రీను, నారాయణ, పూసపాటి సైదులు, జిట్టాంగి సైదులు, ఇమామ్ పాల్గొన్నారు.

కార్మికులు సీఐటీయూ జెండా పక్షాన ఉండాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



భవన నిర్మాణ కార్మికులు సీఐటీయూ జెండా పక్షాన ఉండాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి పాషా పిలుపునిచ్చారు.చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామంలో శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండి పాషా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును ప్రభుత్వం నిఘపెట్టి ప్రభుత్వ అధికారులతో కార్మిక వర్గానికి సక్రమంగా సేవలు అందించేలా చూడాలని కోరారు.వెల్ఫేర్ బోర్డులో కార్మికులు జమ చేసినటువంటి డబ్బును ప్రభుత్వం పక్కదారి పట్టకుండా,కార్మికుల కోసం ఖర్చు పెట్టాలని,అర్హులైన వారికి ప్రభుత్వ అధికారులు రామన్నపేట ఏఎల్ఓ పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కారం చేయాలన్నారు.వారికి లేబర్‌కార్డులు అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు మాట్లాడుతూ కార్మికులకు సేవ చేసే అధికారులు కార్యాలయానికి రోజు రాకపోవడం వల్ల కార్మికులు విసిగి పోతున్నారని,పనులు మాని పది మండలాల పరిధిలోని కార్మికులు రామన్నపేటకు తిరిగి వెళ్తున్నారని, వెంటనే ఏఎల్ఓ కార్యాలయంలో ఉండి సేవలందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలకన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్ ఎస్.లింగోటం గ్రామశాఖ అధ్యక్షుడు లగ్గోనిశ్రీనివాస్,బాతరాజు నరసింహ,బాతరాజు జంగయ్య,బాలరాజు, ఫకీర్,ఎస్ కే ఖాజావలి,ఆనగంటి వెంకటేశం, బాతరాజు రాజు,బొగ్గుల కిష్టయ్య,బొగ్గుల ఇస్తారి,యాదయ్య, బాతరాజు భిక్షమయ్య పాల్గొన్నారు.

రేషన్ హమాలీల అర్ధనగ్న నిరసన

- రేపు జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్

నవతెలంగాణ-రామన్నపేట



సివిల్ సప్లయి హమాలీ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలని నిర్వహిక సమ్మెలో భాగంగా ఆదివారం అర్ధనగ్న ప్రదర్శన ద్వారా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జీఓను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికుల సమ్మె ఐదో రోజుకు చేరిందన్నారు.సివిల్ సప్లయి కమిషనర్, ఏఐటీయూసీ నాయకుల సమక్షంలో జరిగిన చర్చలకు సంబంధించిన జీవో కాపీ విడుదల చేయడంలో ప్రభుత్వం, సివిల్ సప్లయి కమిషనర్ విఫలమయ్యారని ఆరోపించారు. 5 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు సమ్మె చేస్తున్న కమిషనర్‌కు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల సత్తయ్య శివరాత్రి సమ్మయ్య, హమాలీ సంఘం నాయకులు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె నర్సింహ, గొరిగె శంకరయ్య, బండ స్వామి, అంజయ్య నగేష్, రవి, ఉపేందర్, బాలరాజు, మహేష్, పెంటయ్య, అచ్చాలు, అనిల్, శ్రీను, లింగస్వామి, నర్సింహ్మ స్లీపర్ సరిత పాల్గొన్నారు..

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



1989-90వసంవత్సరంలో నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని మోడల్ హైస్కూల్లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమతో కలిసి చదువుకొని ఈ లోకం నుండి వెళ్లిపోయిన మేరీ ,ఆంథ్రోస్, మల్లికార్జున ,బాలు నాయకులకు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గత 35 సంవత్సరాల క్రితం తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో తమ ఆడుకునే ఆటలను అప్పటి మధురమైన రోజులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుకున్నప్పటి ఫోటోలతో ప్రస్తుతం ఉన్న ఫోటోలతో నాడు నేడు నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించి పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వసంత, పెద్ది లక్ష్మి ,నాగరత్నం, రాజ్యలక్ష్మి, రజియా సుల్తానా, రమాదేవి, ఈశ్వరమ్మ వసంత రాంబాబు, అనురాధ ,, పర్వీన్ బేగం ,జయమ్మ , పద్మ ,వెంకట్రావు ,బాబ్జి ,మల్లికార్జున విజయ్ కుమార్ ,గోపాల్ ,సునీల్,, ప్రతాప్, కాజా , సురేందర్ ,శివకుమార్ ,శ్రీరాములు, రాఘవేంద్ర ,నరసింహమూర్తి, రామకృష్ణ, అజీజ్, సుదర్శన్ చక్రవర్తి ,వి శ్రీను ,వేణు, జహంగీర్ , పద్మాచారి ,సత్యనారాయణ , నిరంజన్ ,తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు

- డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క
- పెంచిన డైట్ చార్జీల మేరకు మెనూ పెడుతున్నారా లేదా పరిశీలించేందుకే పర్యటన

నవతెలంగాణ-బీబీనగర్



పిల్లల భవిష్యత్తే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో కేంద్రంలో బీసీ, ఎస్సీ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలను ఆయన పరిశీలించినారు. విద్యార్థులకు అందుతున్న మెనూ కాస్మొటిక్ చార్జీల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. డైట్ చార్జీలు పెంచకముందు పెంచిన తర్వాత మెనూలో వచ్చిన మార్పుల నాణ్యత పాటిస్తున్నారా లేదా అని శుభ్రత ఎలా ఉందన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టోర్‌రూమ్ తరగతిగదులను స్వయంగా తిరిగి పరిశీలించారు.విద్యార్థినులకు అందుతున్న వైద్య సహాయం, వారి ఆరోగ్య వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు.బోధన బోధనేతర సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల డైట్‌చార్జీలు పెంచాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.విద్యార్థులకు పౌష్టికాహారం అందితేనే వారు శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని ఎదిగే సమయంలో కావలసిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేసి టీచర్లు బోధించే పాటలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటారని వివరించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచినట్టు తెలిపారు. పెంచిన చార్జీల మేరకు హాస్టల్లో మెనూ అందిస్తున్నారా లేదా అనే విషయాలను నెలలో ఒకసారి హాస్టల్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించిందన్నారు.అందులో భాగంగానే తాను బీబీనగర్ హాస్టల్‌లో సందర్శించినట్లు తెలిపారు. క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తరుచూ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతర పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.వారి వెంట భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్‌రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎండి ఆవేస్ చిస్తి ,అడిషనల్ కలెక్టర్ గంగాధర్, వీరారెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు గోలి పింగళ్‌రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, సంధిగారి బసవయ్య,సురకంటి సత్తిరెడ్డి, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, తదితరులు ఉన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే రాజ్యాంగ పరిరక్షణ



- కేఎన్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రభుత్వాలు, పాలకులు రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండలేరని కుల నిర్మూలన పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్ అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక, ప్రోగ్రెసివ్, సమూహ రైటర్స్ ఫోరం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సామాజికవేత్త డాక్టర్ రాజు అధ్యక్షతన 75 ఏళ్ల భారత రాజ్యాంగం సవాళ్లు అనే అంశంపై చర్చా వేదిక ఆదివారం స్థానిక మిర్యాలగూడలోని బీసీ భవన్‌లో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అర్థం చేసుకునే విధానంలో మనిషి మనిషికి తేడాలు ఉన్నాయని సరైన విధానంలో ఆలోచించినట్లయితే రాజ్యాంగం అందరికీ సమన్యాయాన్ని కల్పించిందన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు పోస్టులు పెడుతున్నారని రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకున్నట్లయితే రాజ్యాంగ విలువలు తెలుస్తాయని సరైన అవగాహన లేకుండా పోస్టులు పెట్టడం తగదని అన్నారు. విద్యావంతుల వేదిక అంబటి నాగయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి పార్లమెంటుకు సమర్పించేటప్పుడు భారతదేశ ప్రజలమైన మేము తమకు తాముగా ఈ రాజ్యాంగాన్ని సమర్పించుకుంటున్నాము అని అనడంలోనే ప్రజాస్వామ్యం నిమిడి ఉందని అన్నారు. కార్యక్రమంలో సమూహ రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ, కుల వివక్షత పోరాట సమితి నాయకులు రెమడాల పరశురాం, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ జై కొండల్ రెడ్డి,కోల శ్రీనివాస్, డిటిఎఫ్ గణేష్, మైనార్టీ నాయకులు మౌజం హుస్సేన్, డాక్టర్ సాహితీ, అరుణ, సుజాత, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో వ్యక్తి గుండెపోటుతో మృతి

- తనకు ఎవరూ లేరని, మృతదేహాన్ని ఇంటికి చేర్చాలని విలపించిన మృతుని భార్య
- బస్సులో ఎవరూ పట్టించుకోని వైనం
- గ్రామ యువత మానవత్వంతో మృతదేహాన్ని గ్రామానికి తరలింపు

నవతెలంగాణ-చివ్వెంల



ఆర్టీసీ బస్సులో ఓ వ్యక్తి గుండెపోటుతో మృతి చెందగా.. మృతుని భార్య "అమ్మా.. అయ్యా.. నాకు ఎవరూ లేరు. మేము ఒంటరి వాళ్లం, నా భర్త చనిపోయాడు. దయచేసి నా భర్తను మా ఇంటికి చేర్చండయ్యా" అంటూ దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ఆ మహిళను ఓదార్చడానికి బస్సులో ఉన్న వారికి కన్నీళ్లు ఆగలేదు. ఈ విషాదకరమైన ఘటన మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లాలోని ఆత్మకూరు(ఎస్)మండలం తుమ్మల పెన్ పహాడ్ గ్రామానికి చెందిన ఈరబోయిన నర్సయ్య(55) తన భార్య పూలమ్మతో కలిసి వట్టికమ్మంపహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కి ఖమ్మం వెళ్ళడానికి టికెట్ తీసుకోని పోతూన్నారు. మార్గమధ్యలో చందుపట్ల గ్రామంవద్ద నర్సయ్యను భార్య పిలవగా పలకకుండ విగతజీవిగా ఉన్న అతడిని గమనించిన భార్య బస్సు కండక్టర్‌కి సమాచారం ఇవ్వగా 108కి కాల్ చేసి చెప్పారు. వారు వచ్చి చూసి చనిపోయాడని నిర్ధారించారు. భర్త చనిపోయాడని తెలిసిన పూలమ్మ బోరున విలపించింది. అది చూసి అక్కడ ఉన్న తోటి ప్రయాణికులు, గ్రామస్తులు కంటతడి పెట్టారు. తనకు ఎవరూ లేరని, తాము ఒంటరి వాళ్ళం అయ్యామని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ఆమెను ఓదార్చి అక్కడ ఉన్న గ్రామ యువకులు చెరుకు నగేష్, గంధం ప్రేమ్, భాషిపంగు వంశీ, సిద్దోజు రమేష్, మరి కొంతమంది యువకులు మృతదేహాన్ని బస్సు నుండి దించి గ్రామంలోని ఒక ఆటో మాట్లాడి తుమ్మల పెన్‌పహాడ్ గ్రామానికి తరలించి మానవత్వం చాటుకున్నారు.

గోవిందరావుకు పరామర్శ

నవతెలంగాణ-మునగాల

అనారోగ్యంతో హైదరాబాద్‌లో విశ్రాంతి పొందుతున్న జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావును ఆదివారం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.సైదులు పరామర్శించారు. గోవిందరావుకు గత కొన్ని రోజుల క్రితం గుండె ఆపరేషన్ జరిగింది. హైదరాబాదు ఆయనను కలిసి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో రైస్‌మిల్లర్ గాదె సత్యనారాయణ ఉన్నారు.

జర్నలిస్ట్‌ని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఇటీవల జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకార్‌ని అతి క్రూరంగా హత్య చేసి, సెప్టిక్ ట్యాంక్‌లో పడేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కఠినమైన చట్టాలు తీసుకురావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్). జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు గౌడ్, కార్యదర్శి బుక్క రాంబాబు లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్తీస్ ఘడ్ బీజాపూర్, బస్తర్ దండకారణ్యంలో ఉన్న ఆదివాసీల సమస్యలను వెలికి తీయడంలో, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా ముఖేష్ చాలా కీలకంగా ఉండేవాడని దండకారణ్యంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య జరుగుతున్న పోరాటంలో నలిగిపోతున్న ఆదివాసీల హక్కుల కోసం జర్నలిస్టుగా ముఖేష్ జాతీయస్థాయిలో ముఖేష్ చేసిన కృషి వెలకట్టలేనిదని వారన్నారు. బీజాపూర్ జిల్లాలో ఒక రోడ్డు కాంట్రాక్టర్ 50 కోట్ల రూపాయల విలువైన రోడ్డు నిర్మాణ పనులకు ఎటువంటి మార్పులు లేకుండా 120 కోట్ల రూపాయలకు అంచనాలు పెంచి ప్రజాధనాన్ని కొల్లగొట్టాలని చేసిన కుట్రను ముఖేష్ పలు వార్త కథనాల ద్వారా బహిర్గతం చేయటం వల్ల కక్షపెంచుకున్న ఆ కాంట్రాక్టర్ కిరాయి గుండాలతో అతి క్రూరంగా ముఖేష్ ని హత్య చేయించి సెప్టిక్ ట్యాంకులో దాచిపెట్టిన వైనం అత్యంత అమానవీయ సంఘటనని ,ముకేశ్ హత్యకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ముఖేష్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని , దేశంలో జర్నలిస్టుల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టడానికి తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టు రక్షణ కోసం ప్రత్యేకమైన కఠిన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు.జాతీయ జర్నలిస్ట్ సంఘాలు ఆ దిశగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, జిల్లా నాయకులు బుక్క ఉపేందర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-గరిడేపల్లి

సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఎస్కె యాకూబ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల కరపత్రం విడుదల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని యాకూబ్ అన్నారు. కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూస్తుందని కూలీలు అసంఘటిత రంగ కార్మికులకు వలసలు పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. బీఆర్‌ఎస్‌ను తిరస్కరించి కాంగ్రెస్ ఆరు గారెంటీల అనేక వాగ్దానాన్ని నమ్మి ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా విజయవంతంగా అమలు చేస్తూ కార్పొరేటర్లకు దేశ సంపదను దోచిపెడుతుందని అన్నారు. అంబానీ నీల సర్కార్గా మోడీ సర్కార్ మారిందని అన్నారు. గ్యాస్ రోజు వారి వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలు ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు మేధావులు ప్రతి ఒక్కరూ సీపీఐ(ఎం) పార్టీకి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపూరి హుస్సేన్, కపిల్, బేకుమట్ల సత్యం, బండ్ల వెంకన్న, పోలేపల్లి లచ్చయ్య పిట్ట కృష్ణ, సైదమ్మ, ఎల్ కిరీటమ్మ, బి స్వప్న, నిమ్మల మౌనిక, బన్నీ, విజయ్ ఉన్నారు.


అండర్ పాస్ నిర్మాణం కోసం.. 20న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి ప్రభుత్వ ఐటీఐ దగ్గర నేషనల్ హైవే దాటి నాలుగు మండలాల్లోని 40 గ్రామాలకుపైగా రాకపోకలు (ప్రయాణం) కొనసాగించడానికి అండర్ పాస్ నిర్మాణం చేయాలని ఈనెల 20వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య, కో- కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి, సిల్వేర్ మధు కోరారు.ఆదివారం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో కరపత్రం విడుదల చేశారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎల్లయ్య, సిద్ధారెడ్డి, మధు మాట్లాడారు.14 ఏండ్ల నుండి అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడం వల్ల రోడ్డు దాటుతూ వందలాది మంది ప్రాణాలు గాలిలో కలిశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నుండి ఈ నెల 19 వరకు అన్ని గ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వహించి సంతకాల సేకరణ చేసి వందలాది మందితో 20న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య పాల్గొని మాట్లాడగా అనంతరం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటి రామకృష్ణాపురం గ్రామ అధ్యక్షులుగా కొముర్రెల్లి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సుబ్బురు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా చిన్నం సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, పోశయ్య, రాములు, మల్లికార్జున్‌రెడ్డి, బాలల రాములు, వారాలశోభ, చిన్న బీర్‌మల్లయ్య, పెద్ద కిష్టయ్య, భువనగిరి రఘు, సీహెచ్.లలిత, శ్రీశైలంరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర నాయకులకు ఎమ్మెల్యే ఘనస్వాగతం



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌లకు ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఘనస్వాగతం పలికారు. ఆదివారం నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న జాతీయ ఆదివాసి శిక్షణా తరగతులకు హాజరవుతుండగా మార్గమధ్యలో కొండమల్లేపల్లి పట్టణంలోని పాలసీతల కేంద్రంలో కాసేపు ఆగారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానించి మాట్లాడారు. స్వాగతం పలికిన వారిలో పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్‌రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాడుగుల యాదగిరి, ఎలిమినేటి సాయి, కైసర్ ఖాన్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, గడ్డం శ్రీరాములు, మధు నాయక్, భీమ్ సింగ్ నాయక్, ఇస్లావత్ రాకేష్ నాయక్, ఎంపీటీసీలు ఇస్లావత్ శంకర్ నాయక్, జగన్ నాయక్, రాజు నాయక్, లాలూ నాయక్ ఉప సర్పంచ్లు మంగయ్య నాయక్, గంధం సురేష్, ఏ కుల సురేష్, వసు కల బక్కలయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.